APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | గురువారం | 26 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 198 | పేజీలు : 12 | వెల : 5/-



డీలిమిటేషన్‌తో సీట్లు పెరుగుతాయి

2లో

## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు

**96765 49223**

నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్


# కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్

- ఫార్ములా రేస్ కేసు పెట్టిందే అందుకు
- పునరుద్ఘాటించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలైందని.. ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా– ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగ˘లిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని

మిగతా 2వ పేజీలో...



## సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

- విద్యుత్ బాకాయిలు మాఫీ చేయండి
- డిప్యూటీ సిఎం భట్టికి కెటిఆర్ వినతి

2లో



# రేవంత్‌రెడ్డే టార్గెట్

- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా పట్టించుకోరా
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు
- ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి


**జగిత్యాల, నీలగిరివార్త :**

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయ డానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించు కున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్దంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందిం చారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిం చారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరు ద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్‌రెడ్డి ఆరోపిం చారు. తెలంగాణలో కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చే శా రని మండిపడ్డారు. 20నెలలుగా పార్టీలో మాన సిక వేదనకు గురైనట్లు ఆయ న ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాం గ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్య కర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడి యా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవ సరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దేనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యం గం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నార న్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఏం చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూ ర్చితే నేను ఎలా భరి స్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు

మిగతా 2వ పేజీలో...

## కాంగ్రెస్‌కు జీవన్‌రెడ్డి గుడ్‌బై

- నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల







## పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేల కేసు

- స్పీకర్ ప్రసాద్‌కుమార్‌తో సహా ఏడుగురికి హైకోర్టు నోటీసులు

2లో




## కాంగ్రెస్ కార్యాలయం ఖాళీ చేయండి

- అక్బర్ రోడ్డు కార్యాలయం ఖాళీకి నోటీసులు


2లో



## కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

- 27న పార్టీ పేరు ప్రకటన

2లో



## ఇరాన్‌పై గెలిచాం

- ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

2లో


# పెట్రోల్, డీజిల్ కొరత లేదు

- ఇంధన ధరల్లో కూడా మార్పులు లేవు
- దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, గ్యాస్ సరఫరా
- బ్లాక్ మార్కెటింగ్‌పై దాడులు కొనసాగిస్తున్నాం
- పైప్డ్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో దానికే ప్రాధాన్యం
- ఆందోళనల నేపథ్యంలో కేంద్రం మరోమారు ప్రకటన

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

పైపులతో నేచురల్ గ్యాస కు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని, పెట్రోల్, డీజిల్‌కు దేశంలో ఎలాంటి కొరత లేదని, ఇంధనం ధ–రల్లో కూడా మార్పు లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. వదంతులు నమ్మవద్దని కోరింది. గృహావసరాల కోసం వందశాతం పీఎన్‌జీ సరఫరా కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా మని పెట్రోలియం శాఖ సంయుక్త కార్య దర్శి

మిగతా 2వ పేజీలో...



## రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదు

- డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు
- కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



## మీరేమైనా రాజులా..

- గురుగ్రామ్ పోలీసుల తీరుపై మండిపడ్డ సుప్రీం
- చిన్నారిపై అత్యాచారం జరిగితే ఇంత నిర్లక్ష్యమా
- క్రాస్ ఎగ్జామిన్ పేరుతో వేధింపులు చేస్తారా
- కనీసం కేసు కూడా పెట్టకుండా ఏం చేస్తున్నారు
- చిన్నారిని పదేపదే ప్రశ్నించడం ఎంత దారుణం
- మీరే ఎందుకు వారి ఇంటికి వెళ్లలేక పోయారు
- వెంటనే పోలీసులపై చర్యలకు సుప్రీం ఆదేశం

2లో




# రేవంత్ రెడ్డి మళ్లీ సిఎం కావడం కల్ల

- దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలి
- అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. దమ్ముంటే సిద్ది పేటలో తనపై పోటీ చేయాలంటూ రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. అసెంబ్లీ లాబీలో హరీష్ రావు చిట్‌చాట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తల్లకిందులుగా తపస్సు చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని అన్నారు. అసెంబ్లీ నిర్వహణపై కూడా ఆయన విమర్శలు చేశారు. సభను సమయానికి ప్రారంభించడం లేదని, టీ బ్రేక్ పేరుతో గంటల తరబడి వాయిదాలు వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి రావడం, మంత్రుల సంసిద్ధత వంటి కారణాలతో సభను తరచుగా వాయిదా వేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష గొంతును నొక్కుతున్నారని ఆరోపించిన హరీష్, అసెంబ్లీని మరో వారంరోజుల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతులు సహా అన్ని వర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల బీఆర్ఎస్‌కు మేలు జరుగుతుందని, మహిళా రిజర్వేషన్లను తమ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. కుటుంబ నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థిక, రాజకీయ నష్టం జరుగుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇక ఉద్యోగాల అంశంపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని వ్యాఖ్యానించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 16,978 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, మొత్తం 16 నోటిఫికేషన్లు మాత్రమే విడుదల చేశారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటోందని ఆరోపించారు. సంక్షేమ బోర్డుల పరిస్థితిపై కూడా హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో

మిగతా 2వ పేజీలో...



## ఆశావర్కర్ల జీతాలపై హామీ మరిచారా?

- అసెంబ్లీలో ప్రశ్నించిన హరీష్ రావు

2లో

# అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ

- వారికి ప్రత్యామ్నాయ కాలనీ నిర్మాణం
- ఒక్కో కుటుంబానికి 15లక్షల పరిహారం
- నగదు అందచేసిన డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో నివసిస్తున్న గిరిజనుల పునరావాసానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల అభీష్టం మేరకే పునరావాసం చేపడుతున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన 417 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ కౌన్సిల్ హాల్‌లో 14 గిరిజన కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా 160 కుటుంబాలకు నగదు పరిహారం ఇవ్వగా, 257 కుటుంబాలకు ఇల్లు, 5 ఎకరాల భూమిని కేటాయిస్తున్నారు. నాగర్



కర్నూల్ జిల్లా బచారం వద్ద ఆధునిక సదుపాయాలతో పునరావాస కాలనీని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం మొత్తం రూ.62.55 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. పునరావాసం తర్వాత గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు, తాగు నీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. గిరిజన పిల్లలకు ఆధునిక పాఠశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు

మిగతా 2వ పేజీలో...

# పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేల కేసు

## స్పీకర్‌తో సహా ఏడుగురికి హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్, నీలగిరివార్త :** పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరిగింది. దాంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎమ్మెల్యేలతోపాటు స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేసిన జాబితాలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికేపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు ఉన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

# కాంగ్రెస్ కార్యాలయం ఖాళీ చేయండి

## అక్బర్ రోడ్డు కార్యాలయం ఖాళీకి నోటీసులు




**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దేశ రాజధానిలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి అధికారులు నోటీసు అందించారు. ల్యుటియన్స్ జోన్ ఖాళీ చేయాలని అక్బర్ రోడ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి ఎగ్జిట్ నోటీసు ఇచ్చారు. అలాగే 5వ నెంబర్ రైసినా రోడ్‌లోని యూత్ కాంగ్రెస్ ఆఫీస్‌ని కూడా ఖాళీ చేయాలని ఆదేశించారు. మార్చి 28లోపు రెండు ప్రాంగణాలను ఖాళీ చేయాలని డెడ్‌లైన్ విధించారు అధికారులు. 1978 నుంచి అంటే దాదాపు 48 ఏళ్ల నుంచి అక్బర్ రోడ్‌లోని ప్రధాన కార్యాలయం కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను కాంగ్రెస్ నిర్వహిస్తోంది. అయితే, బలవంతపు తొలగింపును అడ్డుకునేందుకు న్యాయపరమైన మార్గాలను పరిశీలించి కోర్టును ఆశ్రయించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మరోవైపు, గతేడాది కోట్లా మార్గ్‌లో తమ కొత్త ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. అయినప్పటికీ అక్బర్ రోడ్ ప్రాంగణాన్ని ఇంకా ఖాళీ చేయలేదు. పార్టీ కార్యకలాపాలు అక్కడే కొనసాగుతున్నాయి. అక్బర్ రోడ్ కార్యాలయంతో తమకు ఎంతో భావోద్వేగ బంధం ఉందని పలువురు పార్టీ సీనియర్లు చెబుతున్నారు. ఈ భవనానికి చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఒకప్పుడు బ్రిటిష్ పాలనలో వైస్రాయ్ లార్డ్ లిన్లిత్‌గో కార్యనిర్వాహక మండలి సభ్యుడైన సర్ రెజినాల్డ్ మాక్స్‌వెల్ ఇక్కడే నివసించారు. 1960ల ప్రారంభంలో భారతదేశంలో మయన్మార్ రాయబారి అయిన డా.ఖిన్ కీ నివాసంగా ఉండేది. ఆ తర్వాత నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న డా.ఖిన్ కీ కుమార్తె ఆంగ్ సాన్ సూకీ చాలా సంవత్సరాలు అక్కడే నివాసం ఉన్నారు. 1977 ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చెందింది. దీంతో పార్టీ చీలిపోయే పలిస్థితులు వచ్చాయి. ఇందిరాగాంధీ వర్గానికి పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఓ భవనం కావాల్సి వచ్చింది. ఇందిరా గాంధీకి విధేయుడైన అప్పటి రాజ్యసభ ఎంపీ జి.వెంకటస్వామి అక్బర్ రోడ్‌లోని తన బంగ్లాను ఇచ్చారు. ఇక, అప్పటి నుంచి కాంగ్రెస్ తరఫున ప్రధానమంత్రులైన రాజీవ్ గాంధీ, పి.వి.నరసింహారావు, మన్మోహన్ సింగ్ సహా అందరూ దీన్ని ప్రధాన కార్యాలయంగా కొనసాగించారు.

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

## 27న పార్టీ పేరు ప్రకటన



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

# ఆశావర్కర్ల జీతాలపై హామీ మరిచారా?

## అసెంబ్లీలో ప్రశ్నించిన హరీష్ రావు



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఎన్నికల సందర్భంగా ఓట్లు దండుకోవడం కోసం అలవిమాలిన హామీలు ఇచ్చి ఇప్పుడు మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా సర్కారుపై నిప్పులు చెరిగారు. ఆశావర్కర్లకు రూ.18 వేల వేతనం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాడు తన ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్నదని ఆయన గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ తన మానిఫెస్టోలో పేర్కొన్న మేరకు ఆశా వర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం ఎప్పటి నుంచి ఇస్తుందని ప్రశ్నించారు. గత వారం రోజులుగా ఆశా వర్కర్లు ధర్నా చేస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం వారికి రూ.18 వేల కనీస వేతనం ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్‌ను కూడా బంద్ చేశారని విమర్శించారు. దాంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు 20 శాతం తగ్గాయని చెప్పారు. దీనిపై ప్రభుత్వ చర్యలు ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్‌ను ఎప్పటి నుంచి తిరిగి ప్రారంభిస్తారో చెప్పాలని నిలదీశారు.

# డీలిమిటేషన్‌తో నగరంలో సీట్లు పెరుగుతాయి

## అది బిఆర్ఎస్‌కు లాభిస్తుందన్న సుధీర్ రెడ్డి

**హైదరాబాద్, నీలగిరివార్త :** డీలిమిటేషన్ జరిగితే గ్రేటర్ హైదరాబాద్‌లో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగే అవకాశముందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఇది తమకు లాభిస్తుందని అన్నారు. నగరంలో బిఆర్ఎస్ బలంగా ఉండడం వల్ల రానున్న ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా పలు రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. టీడీపీ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం అదే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడం రాజకీయాల్లో సాధారణమైందని సుధీర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. అలాగే, సర్ నిర్వహించడం మంచిదేనని ఆయన అభి,ప్రాయపడ్డారు. ఓటర్ల జాబితాను సమగ్రంగా నవీకరించడం అవసరమని చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఓటింగ్ శాతం తగ్గిపోవడంపై కూడా ఆయన స్పందించారు. ఐదేళ్ల పాటు నగరంలో నివసించే ఓటర్లు, ఓటింగ్ రోజు తమ స్వగ్రామాలకు వెళ్లడం వల్ల గ్రేటర్‌లో పోలింగ్ శాతం తగ్గుతోందని ఆయన తెలిపారు.

# ఉగ్ర లింకుల కేసులో మరొకరి అరెస్ట్

## హైదరాబాద్ పాతబస్తీ మహిళ విజయవాడకు తరలింపు



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలుగు రాష్ట్రాల్లో ఉగ్ర లింకులు కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే విజయవాడలో ముగ్గురు యువకులను అరెస్టు చేయగా.. తాజాగా వారిని ఉగ్రవాదం వైపు ప్రోత్సహించిన హైదరాబాద్‌కు చెందిన యువతిని కూడా అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ చంచల్‌గూడకు చెందిన సయిదా బేగంను కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం విచారణ నిమిత్తం ఆమెను విజయవాడకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విదేశీ హ్యాండ్లర్ అల్ హకీమ్ షుకూర్ సూచనలతో సయిదా బేగం పనిచేస్తుంది. ఈ క్రమంలోనే విజయవాడకు చెందని సోహైల్ బెగ్, షరీఫ్, డానిష్ యువకులను తీవ్రవాద సంస్థల వైపు మళ్లించడంలో ఆమె కీలక పాత్ర పోషించిందని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్ మల్లేపల్లి ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

- విద్యుత్ బాకాయిలు మాఫీ చేయండి
- డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ వినతి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌చార్జిల భారంపై తుమ్మలకు సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేసి, వాటిని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రిని కలిసి ఒక లేఖను అందజేశారు. సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో 25 హెచ్.పి. వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుందని, అయితే ప్రస్తుతం విద్యుత్ అధికారులు విధిస్తున్న 'బ్యాక్ బిల్లింగ్' భారం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆయన వివరించారు. 2016 నుంచి 2024 వరకు ఉన్న కాలానికి సంబంధించి సుమారు 127 ఎస్.ఎస్.ఐ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారని, అది సర్‌చార్జిలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ భారీ బకాయిలను చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటంతో పాటు, ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లుల భారాన్ని మానవీయ కోణంలో రద్దు చేసి నేతన్నను అదుకోవాలన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, కార్మికుల ఉపాధిని రక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరుతూ కింద పేర్కొన్న అంశాలపై విజ్ఞప్తి చేశారు:? సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న బ్యాక్ బిల్లింగ్ మరియు సర్‌చార్జి మొత్తాలను పూర్తిగా మాఫీ చేయాలి. పాత బకాయిలతో సంబంధం లేకుండా, పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా ఆదేశాలుఇవ్వాలి.కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టకుండా తక్షణ ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. సిరిసిల్ల నేతన్నల సమస్య కేవలం ఒక ప్రాంతానిది కాదని, అది వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించినదని కేటీఆర్ గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.కెటిఅర్ గారితోపాటు ఏంఎల్సీ ఎల్ రమణ గారు కూడా ఉన్నారు.

# రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదు

- డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు
- కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ&ఝప్తి చేస్తున్నా' అని అన్నారు.

# రేవంత్‌రెడ్డే టార్గెట్

*మొదటిపేజీ తరువాయి..*



నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# మీరేమైనా రాజులా...
# ఎందుకీ నిర్లక్ష్యం

- గురుగ్రామ్ పోలీసుల తీరుపై మండిపడ్డ సుప్రీం
- చిన్నారిపై అత్యాచారం జరిగితే ఇంత నిర్లక్ష్యమా
- క్రాస్ ఎగ్జామిన్ పేరుతో వేధింపులు చేస్తారా
- కనీసం కేసు కూడా పెట్టకుండా ఏం చేస్తున్నారు
- చిన్నారిని పదేపదే ప్రశ్నించడం ఎంత దారుణం
- మీరే ఎందుకు వారి ఇంటికి వెళ్లలేక పోయారు
- వెంటనే పోలీసులపై చర్యలకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

నాలుగేళ్ల బాలికపై జరిగిన అత్యాచారం కేసులో గురుగ్రామ్ పోలీసులు స్పందించిన తీరును సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుపట్టింది. ఆ చిన్నారితో పాటు వారి తల్లిదండ్రులతో అధికారులు ప్రవర్తించిన తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మండిపడింది. బాలికను క్రాస్-ఎగ్జామినేషన్ చేసిన అధికారులను మందలిస్తూ.. ఈ చర్యలు ఆ బాలికను మరింత మానసిక వేదనకు గురిచేయడం సహా అగౌరవపరిచాయని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. తమ కూతురిపై అత్యాచారం జరిగిందని గురుగ్రామ్ పోలీసులకు ఫిర్యాదు చేసినా.. వారు చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ తల్లిదండ్రులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. నిందితుడి సమక్షంలో మేజిస్ట్రేట్.. ఆ బాలికను ఎలా ప్రశ్నించారనే దానిపై పోలీసులు, జిల్లా న్యాయవ్యవస్థ వివరణ ఇవ్వాలని కోరింది. 'పోలీసులు బాధితురాలి ఇంటికి ఎందుకు వెళ్లలేరు? వాళ్లేమైనా రాజులా?' అని ఈ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. ఈ కేసులో హరియాణా తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. చిన్నారులపై లైంగిక నేరాల నుంచి రక్షణ(పోక్సో) చట్టంలోని సెక్షన్ 6(నేరం రుజువైతే 20ఏళ్ల జైలుశిక్ష) నుంచి నేరాన్ని సెక్షన్ 10(పదేళ్ల జైలుశిక్ష)కి ఎందుకు కుదించారని ధర్మాసనం నిలదీసింది. బాలల సంక్షేమ కమిటీ నివేదిక ఆధారంగా అభియోగాలను మార్చినట్టు భాటి సమాధానమివ్వగా.. బాలిక వాంగ్మూలం కంటే ఆ నివేదికకు ఎందుకు ప్రాధాన్యమిచ్చారని ప్రశ్నిస్తూ.. అసమర్థమైన విషయాన్ని సమర్థించవద్దని ఆగ్రహం వ్యక్తం చేసింది. డీసీపీ, ఏసీపీ హోదా కలిగిన పోలీస్ అధికారులు ఈ విచారణలో భాగమయ్యారు. ఆ చిన్నారిపై జరిగిన నేరం గురించి వారి అవగాహన ఇదే అయితే, మరి చట్టబద్ధమైన పాలన సంగతేంటి? అత్యాచారం అంటే లైంగిక చొరబాటు మాత్రమే కాదు. ఈ విషయంలో పోలీసులకు స్పష్టమైన అవగాహన లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. నేర తీవ్రతను తగ్గించేందుకే అత్యున్నత పోలీస్ అధికారులను రంగంలోకి దించారు' అని జస్టిస్ బాగ్చి అన్నారు. పోలీసులు కనీసం చట్టాన్ని చదవలేదు. నాలుగేళ్ల చిన్నారి నిర్దోషిత్వాన్ని నమ్మలేదు. వారికి సిగ్గుండాలి. రాష్ట్రానికి చట్టంపై ఏమాత్రం గౌరవం ఉన్నా, వారిని తక్షణమే బదిలీ చేయాలి. సీసీటీవీ కెమెరాలు లేవని చెబుతున్నారు. 15 రోజులుగా ఏమీ చేయకుండా.. మేమీ కేసును పరిగణనలోకి తీసుకున్నాకే అరెస్ట్‌లు మొదలెట్టారు. మీరెందుకంత తీరిక లేకుండా ఉన్నారో మేమే చెప్పాలా? ఈ కేసు సున్నితత్వం లేమికి పరాకాష్టగా నిలుస్తోంది. సీడబ్ల్యూసీ సభ్యులు ఎవరు? వారిని ఎవరు నియమిస్తారు? వారి అర్హతలేమిటి?' అని సీజేఐ సూర్యకాంత్ ప్రశ్నలవర్షం కురిపించారు. ఈ కేసు నమోదులో భాగంగా అఫిడవిట్‌లో పలుమార్లు ఆ చిన్నారి పేరు ప్రస్తావించడంపైనా ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. గురుగ్రామ్ పోలీసులు నిర్లక్ష్యపూరితమైన, బాధ్యతారహితమైన, పూర్తిగా చట్టవిరుద్ధమైన దర్యాప్తు విధానాన్ని కొనసాగించారని.. ఈ తీరుతో ఆ చిన్నారి మరింత మానసిక క్షోభకు గురై ఉంటుందని అభిప్రాయపడింది.

# కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్

*మొదటిపేజీ తరువాయి..*

స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘిం చలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని విజయవం తంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా-ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలి పేందుకు ఉపయోగించిన ?49 కోట్ల బ్యాంక్-టు-బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నిం చారు. స్కాంగ్రెస్ నాయకులారా.. రండి చూసుకుందామని సవాలు విసిరారు.

# పెట్రోల్, డీజిల్ కొరత లేదు

*మొదటిపేజీ తరువాయి..*

సుజాతా శర్మ తెలిపారు. ఈ మేరకు నోటీఫికేషన్ ఇచ్చామని, నిర్దిష్ట కాలపరిమితి లోపు దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో ఎల్పీజీ, ఇంధనం కొరతపై ఆందోళనలను ప్రస్తావిస్తూ, ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు పాల్పడవద్దని కోరారు. రిఫైనరీలు గరిష్ట సామ-ర్థ్యంతో పనిచేస్తున్నా యని, ఏటా 26 కోట్ల టన్నుల రిఫైనరీ సామర్థ్యం మనకు ఉందని చెప్పారు. గత రెండు రోజులుగా రిటైల్ ఔట్‌లెట్‌లు, పెట్రోల్ బంకుల వద్ద పెద్దఎత్తున జనం క్యూలు కడుతుండటం తమ దృష్టికి వచ్చిం దని, అయితే ఆందోళన అవసరం లేదని, దేశంలో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలున్నాయని చెప్పారు. పెట్రోల్, డిజిల్ ధరలు కూడా పెరగబోవడం లేదని వివరించారు. వలస కార్మికులకు ప్రాధాన్యతా క్రమంలో 5 కిలోల సిలెండర్లు అందిస్తా మని సుజాతా శర్మ తెలిపారు. 26 రాష్ట్రా లకు 22,000 టన్నుల ఎల్పీజీ కేటాయిం చా మన్నారు. మంగళవారం 30,000 ఐదు కేజీల సిలెండర్లు ఇచ్చామని చెప్పారు. బ్లాక్ మార్కె టింగ్, అక్రమ నిల్వలకు కళ్ళెం వేసేందుకు 2,700 దాడులు జరిపామని, 2,000 సిలెండర్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు పెంపుపై వస్తున్న వార్తలు నిజం కాదనీ, గ్యాస్ బుకింగ్ సమయాల్లో ఎలాం టి మార్పులూ లేవనీ వివరించారు.

# రేవంత్ రెడ్డి మళ్లీ సిఎం కావడం కల్ల

*మొదటిపేజీ తరువాయి..*

33 సంక్షేమ బోర్డులు ఉన్నప్పటికీ, వాటిలో 16కి మాత్రమే కార్యాలయాలు ఉన్నాయని, మిగిలిన 17 బోర్డులకు కార్యాల యాలు కూడా లేవని తెలిపారు. కార్పోరేషన్లకు కేటాయించిన నిధుల్లో 99 శాతం లాప్స్ అవుతున్నాయని, కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.

# అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ

*మొదటిపేజీ తరువాయి..*

కూడా కల్పించనున్నారు. దేశంలోనే అత్యధిక పరిహారాల్లో ఒకటిగా భావిస్తున్న రూ.15 లక్షల ప్యాకేజ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, ఈ పునరావాసం ద్వారా సుమారు 1501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరణకు అవకాశం లభించనుంది. పులులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు ఇది కీలకంగా మారనుంది. బచారం పునరావాస కాలనీని మోడల్ గ్రామంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన



**వాషింగ్టన్ :** ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించా లని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్ధానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించినప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగి-స్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

గురువారం

26.03.2026


# జగద్గిరిగుట్టలో బస్ డిపోను ఏర్పాటు చేయాలి

## - ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలి

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్), కుత్బుల్లాపూర్ :**


బడ్జెట్ సమావేశాల్లో 2026-27 ల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా అభివృద్ధిపై నగరానికి చెందిన ఎమ్మెల్యేలతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జగద్గిరిగుట్ట లో అధునాతన బస్ టెర్మినల్ ను నిర్మించాలన్నారు. జగద్గిరిగుట్ట ప్రాంతం నుంచి నగరంతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాలలోని వివిధ ప్రాంతాలకు నిత్యం వేలాదిమంది ప్రయాణికులు బస్సు ప్రయాణం చేస్తూ ప్రయాణిస్తూ ఉంటారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి ఇక్కడికి వచ్చే బస్సులు రాత్రి వేళలో హాల్ట్ అవడంవల్ల సరైన సదుపాయాలు లేక రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అంతేకాక ప్రయాణికులు వేచి ఉండేందుకు ఎటువంటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి జగద్గిరిగుట్ట పైప్ లైన్ రోడ్డులోని సర్వే నెంబర్. 223,224, 237 & 238 లోగల ప్రభుత్వ భూమి బస్ డిపోకు అనుగుణంగా ఉండడంవల్ల ఈ ప్రభుత్వ భూమిని డిపోకు కేటాయించి అభివృద్ధి పరచాలన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాలకు సరైన ప్రజా రవాణా సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున నియోజకవర్గంలోని వివిధ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజా రవాణా లో భాగంగా

..బాచుపల్లి, నిజాంపేట్ నుంచి సికింద్రాబాద్ ( వయా ప్రగతి నగర్, జేఎన్టీయూ, గండిమైసమ్మ),...

..మెహిదీపట్నం (వయా జేఎన్టీయూ), మియాపూర్ టు కూకట్ పల్లి (వయా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, సాయి నగర్ బాచుపల్లి)...

...మియాపూర్ - సికింద్రాబాద్ (వయా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, సాయి నగర్ బాచుపల్లి)...

.. మియాపూర్ టు గండిమైసమ్మ (వయా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, సాయి నగర్ బాచుపల్లి).



.. బాలయ్య నగర్ నుంచి బాలానగర్, కెపిహెచ్బి నుంచి బాలయ్య నగర్ కు బస్సు సదుపాయం ఏర్పాటు చేయాలని కోరారు. లాల్ సాహెబ్ గూడ నుంచి సికింద్రాబాద్ కు అదనపు బస్సు సర్వీసు కావని,

నూతన బస్సు సర్వీసు - 224/స్త్ర, మియాపూర్ నుంచి మేడ్చల్ వయా ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా అపార్ట్మెంట్స్, బహదూర్ పల్లి కావలన్నారు పునః ప్రారంభం - 229ా - నాగులూరు నుంచి మేడ్చల్. బస్సు రూట్ పరిధి పెంపులో భాగంగా బస్ నెంబర్ 195, 195ూ, 195 వీ&+ ( ప్రగతి నగర్ కమాన్ నుంచి మల్లంపేట్ వయా బొడ్డు రాయి, శంబీపూర్), బస్ నెంబర్ 229 - సికింద్రాబాద్ - బహదూర్ పల్లి బస్సును బౌరంపేట్ క్రాస్ రోడ్ వరకు పొడిగించాలి అన్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి వినతిపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ త్వరలోనే జగద్గిరిగుట్టలో అధునాతన బస్ టర్మినల్ తో పాటు బస్ డిపో ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించి బస్ డిపో ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా నగరానికి చెందిన ఎమ్మెల్యేలు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ లో విశ్రాంత పెన్షనర్ల నిరసన

**నీలగిరి వార్త నారాయణఖేడ్ మార్చి 25 :**

కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ లను రెండు విధాలుగా విభజన చేస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదం తెలపడంతో అందుకు నిరసన గా విశ్రాంత ఉద్యోగుల సంఘం నారాయణఖేడ్ ఆధ్వర్యంలో నల్ల బడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 వ సంవత్సరం తర్వాత పదవి విరమణ పొందిన వారికి మాత్రమే ఫెంచన్లు పెంపు ప్రయోజనాలు వర్తిస్తాయని 31/12/2025 వరకు రిటైర్డ్ అయిన ఫెన్షనర్లకు ఎలాంటి ఫెంచన్లు పెంపు ప్రయోజనాలు ఉండవని చెప్పడం కేంద్ర ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అందుకు నిరసన గా నారాయణఖేడ్ పట్టణంలో విశ్రాంత ఉద్యోగులు నిరసన నిర్వహిచారు .అనంతరం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతికి వినతి పత్రం అందజేచారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు, గుండు లక్ష్మణ్, బి. నర్సింలు, వీరయ్య,వెంకటేశం, కిష్టయ్య మాస్టర్,సత్యనారాయణ గౌడ్ ,సంగశెట్టి,తదితరులు పాల్గొన్నారు.




# పెట్రోల్ వంట గ్యాస్ ల గురించి వదంతులను నమ్మొద్దు

- సామాజిక మాధ్యమాల్లో వదంతులను సృష్టిస్తున్న వారిని గుర్తించి పోలీస్ శాఖ వారిపై కఠిన చర్యలు చేపట్టాలి

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్), కుత్బుల్లాపూర్ :**



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ పరిణామాల దృష్టం దేశంలోని ప్రజలకు కావలసిన పెట్రోల్ డీజిల్, ఎల్పిజి గ్యాస్ నిల్వలు తగినంత ఉన్నాయని ప్రజల అవసరాల దృష్ట్యా పెట్రోల్, ఎల్పిజి గ్యాస్ మన మిత్ర దేశాలైన రష్యా, మరియు ఇతర దేశాల నుండి తగినంత దిగుమతి చేసుకుంటూనే ఉందని కొంతమంది కావాలని దేశంలో అంతర్గతంగా అలజడులు సృష్టించడానికి సామాజిక మాధ్యమాలలో పెట్రోల్ ఎల్పిజి గ్యాస్ ల కొరత గురించి వదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఇలాంటి వదంతులను ప్రజలు ఎవరు నమ్మి భయభ్రాంతులకు గురి అవుతూ పెట్రోల్ బంకుల వద్ద పడి కాపులు కాస్తూ మీ సమయాన్ని వృధా చేసుకోకూడదని ఇప్పటికే వదంతులను విని వాహనదారులు నిజాంపేట సర్కిల్ పరిధిలో ఉన్న వివిధ బంకుల వద్ద బారులు తీరుతున్నారని ఇలాంటి వదంతులను సామాజిక మాధ్యమాలలో వ్యాప్తి చేస్తున్న వారిని గుర్తించి తగిన చర్యలు పోలీస్ శాఖ తరపున కూడా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్థానిక అధికారులు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఇలాంటి వదంతులకు చెక్కు పెట్టవచ్చని భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ సూచించారు.

# పి ఎ సి చైర్మన్ గాంధీ చే సెంట్రల్ లైటింగ్ స్ట్రీట్ లైట్స్ ప్రారంభం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ లో రూ.2 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ ( విభాగీ వీధి దీపాలను ) తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నల్లగండ్ల హుడా కాలనీ లో రూ.2 కోట్ల రూపాయల అంచనావ్యయం తో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ( విభాగీ వీధి దీపాలను ) ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వీధి దీపాల ఏర్పాటు ద్వారా కాలనీ వాసులకు రోడ్డు పై వెళ్లే వాహనాలకు చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా విధి దీపాలు దోహదపడతాయి అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. నల్లగండ్ల హుడా కాలనీ లో కొత్త శోభ వచ్చినది అని విధి దీపాల వెలుగులు, ప్రకాశవంతమైన కాంతులు కాలనీ లో విరాజిల్లుతూ కొత్త శోభను సంతరించుకుంది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా రాత్రి సమయంలో వాహన దారులకు,పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయి అని,అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,గచ్చిబౌలి డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

- 27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన

**హైదరాబాద్,మార్చి25, నీలగిరి వార్త**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

# ఈ-మొబిలిటీ విభాగంలో కేకేఎల్ గ్రూప్ తెలంగాణలో తొలి అడుగు

## - హైదరాబాద్‌లో 'దండు'స్ ఈవీ కేకేఎల్ డీలర్‌షిప్ ప్రారంభం





**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మార్చి 25):**

ఈ-మొబిలిటీ రంగంలో అడుగుపెట్టిన 'కేకేఎల్ గ్రూప్' హైదరాబాద్‌లో తన తొలి డీలర్‌షిప్ 'దండు'స్ ఎలక్ట్రికల్ వెహికిల్స్'ను ప్రారంభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ, కేకేఎల్ హైటెక్ ఈవీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ డా. సి.ఎన్. గోపీనాథ్ రెడ్డి డీలర్‌షిప్‌ను ప్రారంభించారు. తెలంగాణ మత్స్యశాఖ చైర్మన్ ఎం. సాయికుమార్, కేకేఎల్ ఎండీ అడైకలం షణ్ముగం, డైరెక్టర్ డా. వెంకట కె. గంజాం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశం క్లీన్ మొబిలిటీ వైపు వేగంగా కదులుతోందన్నారు. భారతదేశంలో అతి పిన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ.. ఈవీ మార్కెట్‌లో మంచి ఆసక్తి చూపుతోందని వివరించారు. ఉత్పత్తిదారులు, వ్యాపారులు, డీలర్లు, పరిశోధకులు కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. కేకేఎల్ తెలంగాణలో అడుగుపెట్టడం ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి బలం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక సరఫరాదారులతో కలిసి అన్ని వయసుల వినియోగదారులకు సరిపోయే ఈవీలను అందిస్తూ ప్రయాణ విధానంలో మార్పు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

తెలంగాణలో తొలి మినీ ఈవీ డీలర్‌షిప్‌ను హైదరాబాద్‌కు చెందిన యువ పారిశ్రామికవేత్తలు నరేష్ దండు, రాజు దండు నిర్వహిస్తున్నారు. గాయత్రినగర్‌లో, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయం సమీపంలో ఈ షోరూమ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేకేఎల్ ఎండీ అడైకలం షణ్ముగం మాట్లాడుతూ, భారత్‌లో ఈవీ వ్యాపారానికి విస్తారమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ద్విచక్ర వాహన రంగం బలంగా కొనసాగుతుందని, కంపెనీ వృద్ధికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని వివరించారు. భౌగోళికంగా ప్రత్యేక వ్యూహాలతో మార్కెట్ విస్తరణపై దృష్టిపెట్టామని చెప్పారు. వినియోగదారుల్లో నిల్వ డిమాండ్ పెరుగుతోందని అన్నారు.

దేశంలో అతిపెద్ద ద్విచక్ర వాహన మార్కెట్లలో ఒకటైన తెలంగాణలో ఎలక్ట్రిక్ బైక్‌ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. హరిత రవాణా విధానాలకు రాష్ట్రప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోంది. సాంకేతిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు, వినియోగదారులకు అవగాహన పెరగడం ఈవీ వినియోగాన్ని పెంచుతున్నాయి. ప్రస్తుతం మొత్తం వాహన విక్రయాల్లో ఈవీల వాటా కేవలం 1% మాత్రమే. అందులో ఎక్కువ భాగం ద్విచక్ర వాహనాలదే. ఈ పరిస్థితి కొత్త డీలర్‌షిప్‌లకు వ్యాపార అవకాశాలను కల్పిస్తోంది. కేకేఎల్ మోడళ్లు అన్ని వయసుల వారి అవసరాలను తీర్చడమే కాకుండా.. వాణిజ్య వినియోగదారులకు అధిక ఆదాయం అందించే సామర్థ్యం కలిగి ఉందని సంస్థ పేర్కొంది.

2026-27 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో ప్రతి నెలా ఐదు కొత్త డీలర్‌షిప్‌లు ప్రారంభించాలని కేకేఎల్ ప్రణాళిక రూపొందించింది. ద్విచక్రవాహనాల వినియోగం అధికంగా ఉన్న నగరాలపై కంపెనీ దృష్టిసారించింది. డీలర్‌షిప్‌లను వ్యక్తిగత డీలర్లు నిర్వహిస్తారు. మౌలిక వసతుల ఖర్చును వారు భరిస్తారు. ప్రచార ఖర్చును కంపెనీ, డీలర్ కలిసి పంచుకుంటారు. ప్రోత్సాహక పథకాల ద్వారా డీలర్లకు అదనపు లాభాలు అందిస్తారు. అమ్మకాల అనంతర సేవలు, విడిభాగాలు, యాక్సెసరీల విక్రయం కూడా డీలర్లకు ఆదాయవనరులుగా నిలుస్తాయి. సంస్థాగత, కార్పొరేట్ విక్రయాలపై కూడా ఈ సంస్థ దృష్టి పెట్టింది.

తమిళనాడులోని సిర్కాళి కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేకేఎల్, దక్షిణ భారతదేశ వ్యాప్తంగా డీలర్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. సూపర్ బైక్స్, స్కూటర్లు, ఆటో లోడర్లు, ప్యాసింజర్ ఆటోలు, మినీ కార్లు, బస్సుల్లాంటి విభిన్న మోడళ్లను అందిస్తోంది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం నగరాల్లో డీలర్‌షిప్‌లను ప్రారంభించాలని రూపొందించింది. 2026 మే నాటికి 10 డీలర్‌షిప్‌లు ప్రారంభించి, ప్రతి డీలర్ నెలకు సుమారు 200 యూనిట్లు విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

నౌకల విక్రయం, సేవలు, ఈవీల అమ్మకాల్లాంటి విభాగాల్లో కేకేఎల్ గ్రూప్‌కు రెండు దశాబ్దాల అనుభవం ఉంది. 18కి పైగా ఓఈఎంలతో కలిసి 25 వేలకుపైగా ఈవీలను ఈ కంపెనీ విక్రయించింది. ఆటోమేషన్ ఇంజినీర్ అడైకలం షణ్ముగం నేతృత్వంలో సంస్థ అంతర్జాతీయస్థాయి సాంకేతికతను వినియోగిస్తూ ఉత్పత్తులు అభివృద్ధి చేస్తోంది.

డైరెక్టర్ డా. వెంకట కె. గంజాం మాట్లాడుతూ, 2026-27లో దక్షిణ భారతదేశంలో వందకు పైగా డీలర్‌షిప్‌లు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతి డీలర్ నెలకు 150 యూనిట్లు విక్రయించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. కంపెనీ అప్పులేమీ లేకుండా బలమైన ఆర్థిక స్థితిలో కొనసాగుతోందని డైరెక్టర్ అరుల్ శెట్టి వెల్లడించారు.

కేకేఎల్ ప్రస్తుతం గ్రెటా, క్రెస్ట్, ఫించ్, స్పార్టన్, గ్రీన్ రైడర్, వెస్పర్ మోడళ్లను విడుదల చేసింది. ఈ వాహనాల ధరలు రూ.50,000 నుంచి రూ.1,50,000 వరకు ఉన్నాయి. లిథియం అయాన్ బ్యాటరీలతో ఆధునిక ఫీచర్లను అందిస్తున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఫైజల్ అహ్మద్ మాట్లాడుతూ, అమ్మకాల అనంతర సేవలు, విడిభాగాలను త్వరితంగా అందించడం, తేలికపాటి బ్యాటరీలు వినియోగించడం ద్వారా వినియోగదారుల సంతృప్తిని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

మరిన్ని వివరాలకు సందర్శించండి: ఞఞఞ.ఎనశ్రీప్తఙవఎష్టవజ.ఎశీఎ

# పాలకుల వివక్ష కు వ్యతిరేకంగా...కదంతొక్కిన కలం కార్మికులు

**- ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి - జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్**
**- విజయవంతంగా ఛలో హైదరాబాద్- వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన**
**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్), కుత్బుల్లాపూర్ :**

జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించ కుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతంఇవ్వలేక పోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు




అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వక పోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో- కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సంయుక్త కార్యదర్శి టి. రమేష్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

# "కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు"

**- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్), కుత్బుల్లాపూర్ :**

గోపన్నపల్లి తండా ఇండస్ట్రీ ఏరియా" రెడీమిక్స్ కంపెనీ"లో అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం లేకుండా అజిత్ కుమార్ సింగ్ ని, డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... రెడీమిక్స్ సెక్యూరిటీ వర్కర్ అజిత్ కుమార్ సింగ్ కి సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల "పిఐపిఎల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వాళ్ళు ఇవ్వాల్సి ఉండగా ఆ డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేసుకుంటూ అజిత్ కుమార్ సింగ్ ని పట్టించుకోకపోవడం జరిగింది... అజిత్ కుమార్ సింగ్ రెడీ మిక్స్ సెక్యూరిటీ వర్కర్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ అజిత్ కుమార్ సింగ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, "శేర్లింగంపల్లి గోపన్నపల్లి తాండ రెడీమిక్స్ కంపెనీ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ వర్కర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, అజిత్ కుమార్ సింగ్ కి మొత్తం సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల రూపాయలు



ఇప్పించడం జరిగింది... అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి జీవితాన్ని కాపాడుకోండి

**- విద్యార్థులకు జగద్గిరిగుట్ట సీఐ వెంకటేష్ సూచనలు**

**కూకట్ పల్లి నీలగిరి వార్త ప్రతినిధి:**

మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని, చిన్ననాటి నుంచే వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ విద్యార్థులకు సూచించారు. స్థానిక రాజీవ్ గృహకల్పలోని సంస్కృతి పాఠశాలలో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వెంకటేష్ మాట్లాడుతూ, తెలియని వయసులో కొందరు మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "దీపం కాలుతుందని తెలిసి ఎవరూ తాకరుడ అదే విధంగా మత్తు పదార్థాల జోలికి కూడా పోకూడదుఅని విద్యార్థులకు స్పష్టంగా సూచించారు. సమాజంలో నకిలీ వస్తువులు ఎలా అందుబాటులో ఉన్నాయో, అదే విధంగా మత్తు పదార్థాలు కూడా సులభంగా లభిస్తున్నాయని తెలిపారు. అయితే వాటిని అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాలికలు ప్రతి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. తెలిసినవారైనా, తెలియని వారైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ప్రభావానికి లోనుకా




కుండా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని సీఐ వెంకటేష్ విద్యార్థులకు హితవు పలికారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించి, ఎవరైనా ప్రమాదంలో ఉంటే వారికి సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రతి సబ్జెక్టుపై పరిపూర్ణంగా సిద్ధం చేయాలని

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**నిలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**

బుధవారం నవాబ్ పేట్ మండలంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసిల్దార్ కార్యాలయాల సందర్శనతోపాటు ఉపాధి హామీ కింద చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న క్రమంలో ప్రత్యేక తరగతులను నిర్వహిం చడం జరుగుతుందని, ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యా ర్థులందరూ ప్రతి సబ్జెక్టుపై పట్టును సాధించాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముందుగా విద్యార్థుల హాజరు పట్టిక, సైన్స్, ఫిజిక్స్, క్రీడా సామాగ్రి, ఎంబ్రాయిడింగ్, కుట్టు పని నేర్పించే గదులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన క్రమంలో ప్రజలందరికీ పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారికి సూచించారు. ఎలాంటి ఆరోగ్య సమస్యల పైన ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని వైద్య అధికారిని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం షెడ్ నిర్మాణం చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్ కు కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలు, వైద్య పరీక్షల నమోదు రిజిస్టర్ లు, ఇన్ పేషెంట్ గదిని కలెక్టర్ పరిశీలించారు. తదనం



తరం కేశవ పల్లి గ్రామంలో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ నిర్మాణానికి సంబంధించి అంచనాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న మహిళా సమాఖ్య భవనాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటనలో తహసిల్దార్ బుచ్చయ్య, ఎంపీడీవో అనురాధ, ఎంఈఓ అబ్దుల్ రెహమాన్, ప్రిన్సిపల్ కృష్ణ కుమార్, డాక్టర్ రోహిత్ కుమార్, సర్పంచ్ లు బలవంత రెడ్డి, నరసింహారెడ్డి, మాణిక్యం సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ కాలనీలో దోమల నివారణకు జి హెచ్ ఎం సి సిబ్బంది చర్యలు

## కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

నేతాజీ నగర్ కాలనీలో దోమలు, క్రిమికీటకాల నివారణకై జిహెచ్ఎంసి సిబ్బంది, ఎంటమాలజీ సహకారంతో కాలనీలో చర్యలు చేపట్టడం జరిగింది. నేతాజీ నగర్ కాలనీలో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ కాలనీలోని ప్రజ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కలిగించారు మన పరిసరాలు మన శుభ్రంగా ఉంచుకోవాలి మురుగునీరు కానీ చెత్త చెదారం ఎక్కడబడితే అక్కడ బయట పారేయకుండా చెత్త జిహెచ్ఎంసి చెత్తబండికే ఇవ్వాలని ప్రజలకు అవగాహన కలిగించారు. చెత్త మనం బయట ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా ప్రభలుతాయి. దోమ కాటు వల్ల మలేరియా డెంగు విష జ్వరాలు ప్రబలుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించారు.



# ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ గా మల్లం. వెంకటేశం గౌడ్

**- బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**హయత్ నగర్ నీలగిరి వార్త (మార్చి 25):**


హయత్నగర్ పట్టణానికి చెందిన మల్లం వెంకటేశం గౌడ్ మోటివేషనల్ స్పీకర్గా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. శని, ఆది, సోమా వారాల్లో నల్గొండ లోని ఒక ప్రైవేటు హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ పౌండర్ గంపా. నాగేశ్వర్ రావు చేతుల మీదుగా మోటివేషనల్ స్పీకర్గా సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఇంపాక్ట్ హెడ్ బోర్డు మెంబెర్ నూనె. సుదర్శన్, నల్గొండ రీజియన్ 2 ప్రెసిడెంట్ కోట్ల సాయికిరణ్, కోటా కవిత నారాయణ,సరిత గూడూరు అంజిరెడ్డి, వీరవెల్లి శ్రీలత, హర్షిత, , రవీంద్ర రెడ్డి నందికొండ,రవీంద్ర చారి, బాలు, సరిత మొదలగు ట్రైనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లం. వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు యువతకి ప్రేరణ కలిగించి వారి లక్ష్యాలు సాధించే విధంగా జ్ఞాన నైపుణ్యాలు అందించడం,నవ భారత నిర్మాణం లో తన డైన శైలిలో సమాజ సేవతో దేశాభివృద్ధిలో పాల్గొనడం తన కర్తవ్యం అని తెలియజేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన 30 ట్రైనర్లు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు గురూజీ గంపా నాగేశ్వరరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ గుప్తాను ఘనంగా సన్మానించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

ఇటీవల రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షునిగా నియమితులైన వెంకటేష్ గుప్తా ఈ రోజు బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వెంకటేష్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గుప్తా అంచెలంచెలుగా పార్టీ లో ఎదిగి ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడిగా, మండల మీడియా సెల్ కన్వీనర్గా, జిల్లా అధికార ప్రతినిధిగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీకి విశేష సేవలు అందించారని కొనియాడారు. పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, కృషిని గుర్తించి వారికి జిల్లా ఉపాధ్యక్ష పదవి లభించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో వెంకటేష్ గుప్తా ఇంకా ఉన్నత స్థానాలకు ఎదిగి పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.



# కేశవపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

- ఎమ్మెల్యే కాలే యాదయ్య తో గ్రామ అభివృద్ధి
- కేశవపల్లి సర్పంచ్ మబ్బు పావని మాణిక్యం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

మండల పరిధిలోని కేశవపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పది లక్షలు నిధులతో సిసి రోడ్డు వేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ మబ్బు పావని మాణిక్యం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషితో గ్రామాన్ని అభివృద్ధి పక్ష విధంగా కష్టపడి పనిచేస్తామని అదేవిధంగా గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి 10 లక్షల మజీద్ చేయించడం అదేవిధంగా సిసి రోడ్ల నిర్మాణానికి 10 లక్షల ఎదురు రావడం మా గ్రామానికి ఎంతో తోదపడుతుందని సర్పంచ్ ఉన్నారు గ్రామంలో ఎలాంటి సమస్యలకు దారి లేకుండా గ్రామాన్ని అభివృద్ధిపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు గ్రామంలో ఎమ్మెల్యే గారి కృషితో నిర్మాణానికి చేపట్టడానికి వెళ్తామని అన్నారు గవర్నమెంట్ స్కూల్ నుండి ఎస్సీ కాలనీ కింది వరకు వేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలపై పిర్యాదులు స్పందించిన జి హెచ్ ఎం సి 3 బిల్డింగుల సీజ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ లో బుధవారం రోజు 44 సర్వే నెంబర్ మక్త మహబూబ్ పేట్ లో పర్మిషన్ లేకుండా ఐదు ఫ్లోర్ బిల్డింగ్ లు కడుతున్న వారిపై ప్రజావాణిలో 16 కంప్లైంట్ ఇవ్వగా అందులో 3 బిల్డింగులు జి హెచ్ ఎం సి అధికారులు సీజ్ చేయడాన్ని అభినందిస్తున్నాం ఇంకా 13 బిల్డింగులు కన్స్ట్రక్షన్ లో ఉన్నందున పర్మిషన్ లేకుండా కట్టే బిల్లింగ్ లను తక్షణమే సీజ్ చేయాలని వారిని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై ట్రిబ్యునల్ బెంచ్ ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని 2016 లో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు ఫ్లోర్లు ఆరు ఫ్లోర్లు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని బిల్డింగులు కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి కన్స్ట్రక్షన్ లో ఉన్న మిగతా బిల్డింగులు కూడా సీజ్ చేయవలసిందిగా కోరుతూ తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తెలియజేశారు.




# దేవాలయ సింహద్వారం భక్తి,విశ్వాసం మరియు సంప్రదాయాలకు ప్రతీక

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- దేవుని గుడి తండాలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మరియు దేవాలయ సింహద్వారం ప్రారంభోత్సవం
- ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

దేవాలయ సింహధ్వారం అనేది దేవాలయానికి ప్రవేశ ద్వారం మాత్రమే కాదని,అది మన భక్తి,విశ్వాసం మరియు సంప్రదాయాలకు ప్రతీకని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కేశంపేట మండలం దేవుని గుడితండాలో శ్రీ లక్ష్మిఅలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సింహద్వారా ఆవిష్కరణ మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజకార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,దేవునిగుడితండా సర్పంచ్ సుజాత హన్మంత్ నాయక్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,ఇప్పలపల్లి సర్పంచ్ జంగయ్య,మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి రాంచదర్, ఉపసర్పంచులు రవి నాయక్,జ్యోతి నరేందర్ రెడ్డి,నాయకులు బద్రునాయక్,నరేందర్,రామకృష్ణ హన్మంత్,శ్రీను,రతన్,దేవునిగుడి తాండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# ఎస్సీ-ఎస్టీ మహిళలకు ఉపాధి మార్గం: లెదర్ హ్యాండిక్రాఫ్ట్ ఉత్పత్తుల్లో నైపుణ్య శిక్షణ పూర్తి

**మల్కాజిగిరి , నీలగిరి వార్త మార్చి 25, 2026:**

కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం మరియు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (౧+జూూ) సహకారంతో, షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) & షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) మహిళల సామాజిక, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా 'లెదర్ ఆధారిత హ్యాండిక్రాఫ్ట్ ఉత్పత్తుల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ' కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (గ్రాజీూఖ), హైదరాబాద్‌లోని కమ్యూనిటీ సైన్స్ కాలేజీ (రిసోర్స్ మేనేజ్‌మెంట్ అండ్ కన్స్యూమర్ సైన్స్ విభాగం) ఆధ్వర్యంలో మార్చి 14 నుంచి మార్చి 25, 2026 వరకు 12 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సముదాయాలకు చెందిన సుమారు 40 మంది మహిళలు పాల్గొని, లెదర్ ఉత్పత్తుల తయారీలో ప్రాక్టికల్ నైపుణ్యం సాధించారు.బుధవారం జరిగిన ముగింపు వేడుకకు కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ వి. విజయలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ మొత్తం శిక్షణా కార్యక్రమాన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇ. శిరిన్ హిమ బిందు కో-ఆర్డినేటర్‌గా సమన్వయం చేసి విజయవంతంగా పూర్తి చేశారు.ఈ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి మార్గాలు సృష్టించుకునేందుకు అవసరమైన నైపుణ్యాలు పొందడం ఈ



కార్యక్రమం లక్ష్యం. లెదర్ బ్యాగులు, పర్సులు, ఇతర హ్యాండిక్రాఫ్ట్ ఉత్పత్తుల తయారీలో వారు ఇప్పుడు స్వతంత్రంగా పని చేయగల స్థాయికి చేరుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ మహిళల సాధికారతకు మైలురాయి అని అధికారులు వ్యాఖ్యానించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్ధవంతంగా అమలు చేయాలని గ్రామా సభలు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చెయ్యాలి

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వ యంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.బుధవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అదనపు కలెక్టర్ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి ల తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఏప్రిల్ 2 నుండి వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.గ్రామ సభ మండల ,నియోజకవర్గ పరిదిలో సభలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాలికలు సిద్ధం చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయం, సన్న బియ్యం బోనస్, రైతు భరోసా, రైతు భీమా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాలు ఇప్పటి వరకు ఎంత మంది లబ్ది దారులకు అందజేశారు, ఇంకా ఎంత మందికి ఇవ్వ వలసి ఉంది, ఆరోగ్య కరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు,




చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు ఇప్పటి వరకు చేసిన వాటి పూర్తి సమాచారము తో లిస్టు సబ్మిట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సిపి ఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అపిటోరియా ఫార్మాలో భద్రతా ప్రమాణాలు సంతృప్తికరం






- సంగారెడ్డి జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ గౌరీ శంకర్
- అపిటోరియా ఫార్మాలో ఘనంగా 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ఐడీఏ పాశమైలారంలోని అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ (యూనిట్-5)లో 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం (మార్చి 24, 2026) నాడు అత్యంత ఉత్సాహంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ గౌరీ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రతా ప్రమాణాల విషయంలో అపిటోరియా యాజమాన్యం తీసుకుం టున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ఏదైనా పని గురించి సరైన అవగాహన లేనప్పుడు సొంత నిర్ణయాలు తీసుకోవద్దు. అర్థం కాని పనిని వెంటనే సూపర్‌వైజర్‌ను అడిగి తెలుసుకోవాలి. అవగాహన లేని పనులకు దూరంగా ఉండటమే ప్రాణ రక్షణకు మార్గం" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సైట్ హెడ్ (వైస్ ప్రెసిడెంట్ - ఆపరేషన్స్) శ్రీ నాగ శేషయ్య, కార్పొరేట్ ఈహెచ్ఎస్ (జునూ) హెడ్ (సీనియర్ వైస్ ప్రెసిడెంట్) శ్రీ తపస్ సాహా, క్లస్టర్ ఈహెచ్ఎస్ హెడ్ (జనరల్ మేనేజర్) శ్రీ అమర్ కుడాలే మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ భద్రతా పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో కంపెనీ ఉద్యోగులు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెట్రోల్, గ్యాస్ నిల్వలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతోనే ప్రజలకు ఇబ్బందులు

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ), కుత్బుల్లాపూర్ :**

"నో స్టాక్" బోర్డులతో పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందులపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి వాటి సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేసి నిల్వ చేసుకున్నట్లయితే ప్రజలు ఇబ్బందులు పడేవారు కాదు అన్నారు.నేటి ఈ పెట్రోల్, గ్యాస్ సరఫరా కొరత సంఘటన యూరియా కొరత సంఘటనను గుర్తుకు తెస్తా ఉంది. దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, అశ్రద్ధ మాత్రమే అని అన్నారు.ప్రస్తుతం విపత్తుతో యుద్ధం ఉన్న దేశాల కంటే యుద్ధం లేని మన దేశంలోనే ప్రజలు అవస్థలు పడతా ఉన్నారు. యుద్ధం జరుగుతా ఉంది, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు గురవుతారనే ముందస్తు ఆలోచన ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిల్వలు సేకరించుకోవాల్సి ఉండే.పరిపాలన గాలికి వదిలేయడం వల్లనే ఈ సమస్య తయారయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడతా ఉన్నారని ప్రస్తుత పరిస్థితికి తోడు ప్రధాని కరోనా వంటి పరిస్థితులకు ప్రజలు సిద్ధంగా ఉండండి అనడంతో ప్రజలు మరింత అయోమయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భేషజాలకు పోకుండా సమన్వయపరచుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలి.



# రామప్రభు ఆధ్వర్యంలో పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ చే ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం

**మియాపూర్ నీలగిరి వార్త**

మియాపూర్ 240 డివిజన్‌లో స్థానిక నాయకుడు అట్టేపల్లి రామప్రభు మియాపూర్ ప్రజల ఆరోగ్యరీత్యా ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్‌ను బుధవారం రోజు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్య సాయం త్వరితగతిన అందాలనే ఉద్దేశంతో ఈ అంబులెన్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ఏర్పాట్లు చేసిన రామప్రభును ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శేర్లింగంపల్లి కాంగ్రెస్ కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి అట్టేపల్లి పురుషోత్తం శర్మ సమ్మెట ప్రసాద్ డాక్టర్ రవికుమార్ చౌదరి నరసింహారెడ్డి రాజేంద్రప్రసాద్ స్వామి ఆంజనేయులు ప్రసాద్ నాయుడు ఏ ఆర్ పి టీం సభ్యులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.




# మిర్యాలగూడలో కామాఖ్యా అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆపాలని రైల్వే మంత్రికి లేఖ రాసిన వెంకన్న యాదవ్

**నీలగిరి వార్త / మార్చి 25/**

**నల్గొండ జిల్లా ప్రతినిధి : శంకర్**

తెలంగాణ రాష్ట్ర బీసీవై పార్టీ పీఏసీ సభ్యుడు,మిర్యాలగూడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బొడ్డు వెంకన్న యాదవ్ , ఇటీవల ప్రారంభమైన 15673/15674 చర్లపల్లికామాఖ్య అమృత భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో ఆపాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి వినతి పత్రం సమర్పించారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాలకు ముఖ్య రైల్వే కేంద్రంగా ఉండటమే కాకుండా సూర్యాపేట జిల్లాకు సమీప ప్రధాన రైల్వే సౌకర్యంగా ఉందని తెలిపారు. “తెలంగాణ రైస్ హబ్”గా పేరుగాంచిన ఈ ప్రాంతంలో అనేక బియ్యం మిల్లులు, సిమెంట్ కర్మాగారాలు ఉండి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికులు పెద్ద సంఖ్యలో ఇక్కడ పనిచేస్తుండగా, రైలు ఆగకపోవడం వల్ల వారికి స్వగ్రామాలకు వెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అదనంగా, మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన అనేక మంది విద్యార్థులు ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నందున, ఈ రైలుకు నిలుపుదల కల్పిస్తే వారి ప్రయాణం సులభమవుతుంది. అంతేకాకుండా, ఈ ప్రాంతానికి చెందిన అనేక మంది భక్తులు, ముఖ్యంగా ఆర్య వైశ్య సమాజానికి చెందిన వారు కామాఖ్య అమ్మవారిని తమ ఇంటి దేవతగా భావించి తరచుగా కామాఖ్య దేవాలయానికి యాత్రలు చేస్తుంటారని, ఈ రైలు వారికి ముఖ్యమైన అనుసంధానంగా ఉంటుందని తెలిపారు. పై విషయాలను పరిగణనలోకి తీసుకుని, మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో ఈ రైలుకు ఆపుట అత్యంత అవసరమని ఆయన పేర్కొంటూ, విద్యార్థులు, వలస కార్మికులు, వ్యాపార వేత్తలు మరియు భక్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడమే కాకుండా ప్రయాణ ఇబ్బందులను తగ్గిస్తుందని తెలిపారు. ఈ ప్రజా డిమాండ్‌ను రైల్వే మంత్రి దయచేసి పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.


భారత చైతన్య యువజన పార్టీ
BHARATHA CHAITANYA YUVAJANA PARTY
भारत चैतन्य युवजन पार्टी
బహుజన చైతన్యం - యువజన పోరాటం
No. 8-2-268/C/15, Arora Colony Phase I, Road No. 3, Banjarahills, Hyderabad - 500034.
Website: www.bcyparty.org

Date: 25th March 2026,
Hyderabad.

To,
Ashwini Vaishnaw Ji,
The Honourable Railway Minister,
Ministry of Railways,
Government of India.

Subject: Request for stoppage of Train No. 15673/15674 Charlapalli – Kamakhya Amrit Bharat Express at Miryalaguda(MRGA) Railway Station

Respected Sir,

I humbly request your kind consideration for providing stoppage at Miryalaguda Railway Station(MRGA) for the recently launched Charlapalli–Kamakhya Amrit Bharat Express (15673/15674). Miryalaguda, located in Nalgonda district, serves as the nearest major railhead for Suryapet district and is a vital center for the surrounding regions. It is widely known as the “Rice Hub of Telangana” and part of an important industrial corridor, with numerous rice mills and cement factories contributing significantly to the local and regional economy. A considerable number of migrant workers, particularly from Bihar, are employed in these industries, and the absence of a halt causes them substantial inconvenience while traveling to their native places. Furthermore, many students from Miryalaguda pursue higher education in the northeastern states, and a direct stoppage would greatly ease their travel. In addition, a large number of devotees from this region, especially devotees from the Arya Vaishya community who worship Maa Kamakhya as their family deity, regularly visit the sacred Maa Kamakhya Temple, and this train serves as a vital link for their pilgrimage.

In view of the above, granting a stoppage at Miryalaguda Railway Station is highly important, as it would benefit students, employees, migrant workers, business travellers, and pilgrims alike. It would enhance regional connectivity, reduce travel hardship, and support economic and social mobility. I sincerely request you to kindly consider this public demand and take necessary action at the earliest.

Thank you for your time and consideration.

BODDU VENKANNA YADAV
Contested MLA – Miryalaguda &
PAC Member - Telangana

# పెట్రోల్, డీజిల్ సరఫరాపై వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలో ఇంధన (పెట్రోల్, డీజిల్) కొరత ఉందంటూ సాగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుని బారులు తీరవద్దని ఆమె సూచించారు. ఇలాంటి చర్యల వల్ల అనవసరమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడమే కాకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు.పెట్రోల్ లేదా డీజిల్ కొరత ఉందంటూ ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే, వారిని గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు తమకు అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇంధనాన్ని నిల్వ చేయకూడదని కోరారు. ఎవరైనా అక్రమంగా నిల్వలు చేపడితే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజలందరూ సంయమనం పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ తెలిపినారు.

# పెన్షనర్లకు పాలిట శాపంగా వ్యాలిడిషన్ చట్టం

**- వ్యాలిడిషన్ చట్టం రద్దు చేయాలి.....**

**- కోదాడ ఆర్డీవోకు పెన్షనర్ల వినతి.....- రాష్ట్ర పెన్షనర్ల సంఘం అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య.........**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 25**

మునగాల:కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన వ్యాలిడిషన్ చట్టం2025 దేశంలోని లక్షలాది మంది పెన్షనర్ల జీవితాల్లో అంధకారం నింపుతుందని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా పెన్షనర్ల సంఘం పిలుపుమేరకు బుధవారం కోదాడలో ఈ చట్టానికి వ్యతిరేకంగా కోదాడ సంఘ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా తరలి వెళ్లి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు.జనవరి 1, 2026 కంటే ముందు పదవీ విరమణ చేసిన వారికి డీఏ,పీఆర్సీ ప్రయోజనాలు ఉండవని చెప్పడం పెన్షనర్ల ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ మేరకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనెపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువర




ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు,అసోసియేట్ అధ్యక్షులు వి జానయ్య, ఉపాధ్యక్షులు గులాం ఎస్ దాని, భ్రమరాంబ, సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ శంబయ్య, ఈసీ మెంబర్ బాలేమియా, మణిరం, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ పృథ్వీ రాజు నాయక్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వేద పండితులచే వేదమంత్రోచ్చరణతో స్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కల్యాణోత్సవం తిలకించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సుభద్ర, బిచ్చు నాయక్, మోహన్, తేజ, దేవా, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

**- జిల్లా ఎస్పీ .స్నేహ మెహ్రా, ఐపీఎస్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి, పెండింగ్ కేసులు నేరాల నియంత్రణపై ఎస్పీ సుదీర్ఘంగా సమీక్షించారు. సమావేశంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులు మరియు వాటి దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులకు ప్రశ్నించి దిశ నిర్దేశం చేసినారు. ముఖ్యంగా దొంగతనాల నియంత్రణకు, దొంగతనం కేసుల ఛేదనకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతికతను ఉపయోగించి ‘డిటెక్టివ్‘ నైపుణ్యాన్ని పెంచుకొని,కేసులను ఛేదించి, రికవరీ శాతాన్ని మెరుగుపరచి, బాధితులకు తమ సొత్తును అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు మరియు సిబ్బంది అత్యంత మర్యాదగా ప్రవర్తించాలని ఎస్పీ చెప్పారు. ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకాన్ని కలిగించేలా ‘విజిబుల్ పోలీసింగ్‘ నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు మరియు బాలల భద్రతకు సంబంధించి పోక్సో. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, నిందితుల అరెస్టుల విషయంలో అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్ కేసులను సవాలుగా తీసుకుని త్వరగా ఛేదించాలని ఆదేశించారు. రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ బ్లాక్ స్పాట్లను గుర్తించి, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరియు ట్రాఫిక్ ఉల్లంగాణ పైన స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాదలపైనా మరిన్ని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. నేరాల నియంత్రణలో సాంకేతికత వాడకం పెరగాలని, కొత్త సీసీటీవీ కెమెరాల




ఏర్పాటుతో పాటు పాత వాటిని రిపేర్ చేయించి, వాటన్నింటినీ జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. చివరగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ‘అరైవ్ - అలైవ్‘ , డ్రగ్ నియంత్రణపైన అవగాహన కార్యక్రమాలు ద్వారా ప్రజలకు రోడ్డు భద్రత, డ్రగ్స్ నివారణ పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ప్రాధాన్యతను కాక్షిదారులకు తెలియజేసి, కేసుల త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డి సి ఆర్ బి. డీఎస్పీ జానయ్య, డిటిసి డీఎస్పీ శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, ఏ ఆర్ డీఎస్పీ వీరేష్,సీఐ లు, ఎస్.ఐలు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించటం అభినందనీయం

**- ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు**

**నీలగిరి వార్త గరిడేపల్లి**

గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఈ రోజు ప్రాథమిక పాఠశాల పాత అప్పన్న పేట లింగనబోయిన రామకృష్ణ మరియు లింగనబోయిన సతీష్ కుమార్ జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ లింగబోయిన త్రిపురాంబ పాఠశాలకు 12,000 విలువైన ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించటం అభినందనీయమని, అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిపాటి కవిత జానయ్య , పాఠశాల ఏఏపియస్ చైర్మన్ ఇంజమూరి గురవమ్మ, గ్రామ ఉప సర్పంచ్ మదర్,మాజీ సర్పంచులు ఎడపల్లి చంద్రారెడ్డి, గుడుగుంట్ల బిక్షం, డాక్టర్ అఖిల్ కిషోర్, గ్రామ కార్యదర్శి ప్రేమలత, ఉపాధ్యాయులు సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆటలు ఇక సాగవు

**- ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తారా?**

**- -రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి శ్రీశైలం రెడ్డి**

**తాండూరు,మార్చి 25 నీలగిరి వార్త :**

తాండూరులో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆటలు ఇక సాగవని, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయించడం అలవాటు అయిందని బిఆర్ఎస్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి శ్రీశైలం రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధుల పంపిణీలో బిఆర్ఎస్ సర్పంచులకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వివక్ష చూపిస్తున్నారని మండిపడ్డారు. బుధవారం టిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షులు సిరిగిరి పేట్ వీరేందర్ రెడ్డి అధ్యక్షతన ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజక వర్గం లో గ్రామలకు కేంద్రం ఇచ్చే నిధులపై మీ పెత్తనం ఏందని మనోహర్ రెడ్డిని ప్రశ్నించారు. తాండూరు ప్రజల పక్షాన పోరాటం గాని లేకుంటే ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఎంత సాగు భూమి ఉన్న రైతు బంధు మాత్రం ఒక ఎకరాకు మాత్రమే డబ్బులు వేశారన్నారు. గద్దర్ అవార్డులో మాత్రం రాష్ట్రం ప్రభుత్వం లక్షన్నర కోట్లు వృధాగా చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులమీద ప్రేమ లేదన్నారు. తాండూరులో అక్రమంగా నాపరాతి గనులు శుద్ధ మట్టి ఇసుక రావణా జోరుగా సాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నిధుల పంపిణీలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వివక్ష చూపలేదన్నారు. ప్రతి గ్రామానికి రూ.50 లక్షల నిధులు ఇచ్చిన ఘనత రోహిత్ రెడ్డి కే దకిందన్నారు. అందరికీ సమానంగా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. మనోహర్ రెడ్డి వెంట ఉన్న లీడర్లు గతంలో ఉన్నవారే కదా అని అన్నారు . ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి సర్పంచులు స్వరూప, సునందమ్మ శరణమయ్యప్ప, నాయకులు రాంలింగారెడ్డి, రాజప్ప గౌడ్ , ఉమాశంకర్, రాములు, శకుంతల వీరారెడ్డి, ,శ్రీనివాస్ ,రాకేష్ గౌడ్, ప్రవీణ్ ,రాజులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

# క్రమశిక్షణతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

**- టీజీఎంఎస్ అండ్ జూనియర్ కళాశాల నేరేడుగొమ్ము**

**పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభం**

**నేరేడుగోమ్ము దేవరకొండ నీలగిరి వార్త**

ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ముందడుగు వేయాలి ఎమ్మార్వో ఉమాదేవి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని నేరేడుగొమ్ము ఎమ్మార్వో ఉమాదేవి గారు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కే.శిరీష తో కలిసి స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కే. శిరీష మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో స్కౌట్స్అండ్ గైడ్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ఏ కోటేష్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంతో ముందుకు అడుగు వేయాలని చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కౌట్స్ మాస్టర్ శ్రీను నాయక్, గైడ్ టీచర్ రాజ్యలత, ఆంజనేయులు, మొదలగు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రికార్డు స్థాయిలో కొండమల్లేపల్లి సంత వేలం పాట రూ. 3, 80,01,000

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి పశువుల సంత 2026-27 సంవత్సరానికి మూడు కోట్ల 80 లక్షల ఒక వెయ్యి రూపాయలు (38001000) వేలం పాటలో కల్వకుర్తి కి చెందిన వర్గాల భాస్కర్ రెడ్డి దక్కించుకున్నారు. గత పదేళ్ల పాలనలో ఉన్నవాళ్లు రాజకీయా ఒత్తిళ్లకు భయపడి సంవత్సరానికి కోటి 22 లక్షల ఆదాయం మాత్రమే కొండమల్లేపల్లి పశువుల సంతకు సరిపెట్టారు. కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, పాలకవర్గం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాల వ్యవధిలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో పశువుల సంత వేలం పాటలో రికార్డు స్థాయి ధరలో మొదటి స్థానంలో నిలిపిన కొండమల్లేపల్లి పాలకవర్గం. ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన వాటన్నిటిని అధిగమిస్తూ పంచాయతీరాజ్ చట్టం నియమ నిబంధనలను పాటిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తూ తెలంగాణలోనే కొండమల్లేపల్లి పశువుల సంత వేలం పాటను నెంబర్ వన్ స్థానంలో తీసుకొచ్చిన కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి గారికి పాలక మండలి ధన్యవాదాలు తెలిపారు. ఈ వేలం పాటలో మొత్తం 25 మంది పాల్గొన్నారు.



# నర్సింహులగూడెం గ్రామంలో వినూత్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం ప్రారంభం

## - గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించడమే మా ధ్యేయం సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 25**

మునగాల:మండలపరిధిలోని నర్సింహుల గూడెం గ్రామంలో సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య సహకారంతో వినూత్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగావైద్య శిబిరాన్ని సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య ప్రారంభించి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు అనంతరం గ్రామంలో సుమారు ఐదు వందలమంది ప్రజలు ఆరోగ్య సేవలు వినియోగించుకున్నారు, ఈకార్యక్రమంలో ప్రముఖగుండె వైద్యులు డా.వరప్రసాద్ న్యూరో పిజిషియన్ డా.రిజ్వాన్ గ్యాస్ట్రో వైద్యులు డా.ఉదయ్ దీంతో వైద్యులు డా.ప్రవళిక మేనేజ్మెంట్ నల్లగట్టు నగేష్,ఉప సర్పంచ్ సీతారాములు మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, మాజీసర్పంచ్ సూర్యనారాయణ, కొండారెడ్డి, సిపిఎం నాయకులు సోమపంగు నర్సయ్య,మారం వెంకటరెడ్డి సోమపంగు గణేష్ డివైఎఫ్ఐ నాయకులు సత్యనారాయణ, ఖాశీంఆలీ మధార్ గ్రామ పంచాయతీ వార్డుసభ్యులు పెద్దలు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే.. రాజ మార్గం..కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తాడు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు

## - ఈనెల 28న జరిగే జాతీయలోక్ అదాలకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి- ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 25**

మునగాల:రాజీమార్గమే రాజ మార్గమని, కక్షిదారులు సత్వర న్యాయం కోసం జాతీయ లోక్ అధాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మునగాల మండల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,ఈనెల 28న నిర్వహించ నున్న జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు.సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని,కక్ష కారు ణ్యాలతో ఏమీ సాధించలేమన్నారు. రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లేనని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుం దన్నారు. కొట్టుకుంటే ఒకరే గెలుస్తారని, రాజీ పడితే ఇద్దరుగెలుస్తా రన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీపడ దగిన కేసులో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులలో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బు లను వృధా చేసుకోవద్దని, జ్యుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# కుమార్తె పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: మార్చి25**

మునగాల:మండలకేంద్రానికి చెందిన బచ్చలకూర రాజీవ్ వీరమణి ల మొదటి కుమార్తె బచ్చలకూరి కనిష్క,పుట్టినరోజు సందర్భంగా బుధవారం కోదాడ పట్టణంలోని శనిగల రాధాకృష్ణ మానసిక అనాధ ఆశ్రమంలో 60 మంది అనాధ పిల్లలకుఅన్నదాన కార్యక్రమంనిర్వహించారు, ఈసందర్భంగా కనిష్క తన తల్లిదండ్రులతో కలిసి కేక్ కట్ చేసి అనాధాశ్రమంలోని మానసిక వికలాంగులుగా ఉన్నఅనాధలకు స్వీట్లు కేకు పంచి పెట్టారు, ఈసందర్భంగా కనిష్క తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ కూతురి పుట్టినరోజు వేడుకల్ని మానసిక వికలాంగులుగా ఉన్న అనాధాశ్రమంలోని అనాధల మధ్య జరుపుకోవడం తమకు సంతృప్తిగా ఉందని,గత రెండు సంవత్సరాలుగా తమ కూతురి పుట్టిన రోజు వేడుకల్ని అనాధాశ్రమంలోనిసమాజానికి దూరంగా కుటుంబ బాధ్యతలు బంధుత్వాలు తెలియని అనాధలకు అన్నదానం నిర్వహించడం ద్వారా తాము వారికి ఒక పూట కడుపు నింపడం తమకు ఎంతగానో మానసిక సంతృప్తిని అందించిందని ఆనందం వ్యక్తం చేశారు.



# చెక్ బౌన్స్ కేసులో నిందితురాలికి పది లక్షల జరిమానా

## - జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 25**

మునగాల:కోదాడ పట్టణంలోని మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు చెక్ బౌన్స్ కేసులో బుధవారం తీర్పు వెలువరించింది. నిందితురాలు కొప్పుల కామేశ్వరమ్మ (భర్త అరె రవీందర్ రెడ్డి)కి రూ. 10 లక్షల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. మునగాల మండలం నర్సింహాపురానికి చెందిన వేమూరి సత్యనారాయణ వద్ద 2017లో కామేశ్వరమ్మ రూ. 5 లక్షలు అప్పుగా తీసుకున్నారు. తిరిగి చెల్లించే క్రమంలో ఇచ్చిన చెక్కు బౌన్స్ కావడంతో బాధితుడు కోర్టును ఆశ్రయించారు. ఫిర్యాదుదారుని తరపున న్యాయవాది డి.నాగార్జున రావు వాదనలు వినిపించారు. తీసుకున్న మొత్తానికి రెట్టింపు (పది లక్షలు) చెల్లించాలని, లేనిపక్షంలో నాలుగు నెలల జైలు శిక్ష అనుభవించాలని జడ్జి ఆదేశించారు.



# శ్రీరాముడు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

శ్రీరాముడు తండ్రి మాటను జవదాటకుండా 12 ఏండ్లు అరణ్యావాసం చేశాడని శ్రీ సంతోషిమాత దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ తెలిపారు. శ్రీ సంతోషి మాత ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి నవరాత్రోత్సవాల సందర్భముగా ఉగాది నుండి శ్రీరామనవమి వరకు ఏర్పాటు చేసిన శ్రీరామ భజన, శ్రీ సామూహిక లలితా సహస్ర నామ పారాయణం కార్యక్రమంలో బాగంగా బుధవారం ఆయన మాట్లాడుతూ. భిన్నత్వం లో ఏకత్వం లాగా శ్రీ రాముడు భారత దేశంలో జన్మించి ప్రజా రంజక పాలన అందించారని కొనియాడారు. కలియుగం లో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనలు పెంపొందించు కోవాలని తెలిపారు.మార్చి నెల 27 శుక్రవారం శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, తాళ్లపల్లి రామయ్య, తల్లాడ కృష్ణ మూర్తి ,కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్యకళ, సామా సుశీల, కొల్లూరు రత్నమాల, తాళ్ళపల్లి సుగంధ మాల, బెలిదే అశోక లక్ష్మి , మోదుగు నాగమణి, పోతుగంటి సంధ్య,ఓరుగంటి కనక రత్నం,వీణారాణి, జగదీశ్వరీ, సోమేశ్వరీ, మంత్రాల పద్మ, కందిబండ విజయ,పులిజాల లక్ష్మి కళ, కంచర్ల లీల,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న చిలువేరు అంజయ్యకు

## - అండగా నిలిచిన ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**గట్టుపల్,నీలగిరి వార్తా ప్రతినిధి,మార్చి 25:**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చిలువేరు అంజయ్య గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఇఎల్వీ (జూం) ఫౌండేషన్ సభ్యులు, ఆయన పరిస్థితిని ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు.అంజయ్య ఆరోగ్య పరిస్థితి గురించి వివరంగా తెలుసుకున్న భాస్కర్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించారు. అవసరమైన నెలరోజులకు సరిపడే మందులను సమకూర్చాలని ఫౌండేషన్ సభ్యులకు ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు నేడు ఫౌండేషన్ సభ్యులు స్వయంగా అంజయ్య ఇంటికి వెళ్లి, అవసరమైన మందులను అందజేశారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ, తన ఆరోగ్య పరిస్థితిని గుర్తించి, తక్షణమే స్పందించి సహాయం అందించిన ఇఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కు మరియు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

## - దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్

**నీలగిరివార్త: మార్చి 25**




దేవరకొండ ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్ )వందలాది మందికి విద్య ఉద్యోగ అవకాశాలను కల్పించి ఉన్నతలుగా తీర్చిదిద్దుతుందని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ అన్నారు. స్థానిక కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జి సెంటర్ సహకారంతో ప్రముఖ ఫార్మా సంస్థ ఎంఎస్ ఎన్ లాబోరేటరీ ప్రవేట్ లిమిటెడ్ లో ప్రొడక్షన్ ట్రైనీ పోస్టుల భర్తీ కోసం జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువును ఏ విధంగా అయితే కష్టపడి మూడు సంవత్సరాలు చదివి ఆ తదానంతరం ఉద్యోగాలను పొంది ఉపాధి కల్పనకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి నాయక్, వైస్ ప్రిన్సిపాల్ కోటయ్య, టీఎస్ కే సి కోఆర్డినేటర్ లింగమయ్య, శివకృష్ణ ,యాదయ్య, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల దౌర్జన్యాలు సహించం
# డీసీసీబీ జప్తులు ఆపకపోతే ప్రత్యక్ష ఆందోళనలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రైతుల పట్ల ప్రభుత్వం రుణాల రికవరీ విషయంలో దౌర్జన్యాలకు పాల్పడుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆరోపించారు. డీసీసీబీ అధికారుల రుణాల రికవరీ ఇష్టలను వెంటనే అపాలని కోరుతూ బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను డిప్యూటీ తహశీల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాదారు. రైతాంగం పట్ల హీవంపు దర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

గేదెల రుణాల విషయంలో డిసిసిబి అధికారులు ఇళ్ల వద్దకు వచ్చి జప్తులు చేస్తామని నోటీసులు అందించి భయందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన రుణాల కు సబ్సీడీ ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. సబ్సీడీ ఇచ్చే వరకు ఇప్పులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. డీసీసీబీ అధికారుల తీరు మారకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సీజన్ ప్రారంభమైనప్పటికీ నేటి వరకు ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్నారు. గ్రామాలలో దళారులు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.సత్యనారాయణ, మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, కొండా హర్షవర్దన్, కృష్ణారావు, కళ్యాణం నాగేశ్వరరావు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, తొగాటి నాగచారీ, కొదమగుళ్ల స్వామిదాసు, కొండా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని తిరుమలాపురం పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ సూచించారు. మండలం లోని తిరుమలాపురం లోని అంగన్వాడీ కేంద్రం ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారుల హజరు పట్టిక ప్రకారం ఉన్నారా లేదా అని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వారి తో। కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. టీచర్. ఆయా లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... అంగన్వాడీ కేంద్రాం కోసం ప్రభుత్వం నిధులు పెంచాలనీ సూచించారు. గర్భిణీలు, బాలింతలు కేంద్రంలో అందించే పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . చిన్నారుల తల్లిదండ్రులు కూడా కేంద్రంకు వచ్చి అందుతున్న పాష్టికాహారం ను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్ వాడీ టీగర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## - శ్రీ భక్తాంజనేయ స్వామి వారి 25 సంవత్సరాల వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం హంటర్ రోడ్ లో జాగర్ల మూడి కోటయ్య సతీష్ శర్మ ఆధ్వర్యంలో పుణ్యాహవచనము, వాస్తు హోమము, కుంభాభిషేకము రజతోత్సవ వేడుకలు జరిగినవి . ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గోనెల రవీందర్,ప్రధాన కార్యదర్శి బురేల సత్యనారాయణ, కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు తోట సంపత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవునూరి అంజయ్య హనుమకొండ జిల్లా కార్యదర్శి మాటేటి రాధిక ప్రదీప్ చైతన్య కోశాధికారి చౌళ్ల లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. అధ్యక్షులు గోనెల రవీందర్ మాట్లాడుతూ గతం లో అసోసియేషన్ ప్రక్కన వాగులో ఆంజనేయ స్వామి విగ్రహం దొరకగా విగ్రహన్ని ప్రతిష్టించి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి,



హనుమాన్ జయంతి, స్వామి వారి నృక్షత్ర హోమాలు నిత్య నైవేద్యలు అంగరంగ వైభవం గా జరిపించాం. స్వామి వారి కరుణ కటాక్షలతో మా రైస్ మిల్లర్స్



అందరూ సుఖ శాంతులతో ఉన్నామని 25 సంవత్సరాల కుంభభిషేకం మా యొక్క టీం తో చేయడం నాకు ఎంతో ఆనందాయకమని అదృష్టం గా భవిస్తున్నాను. ఇశీకా ముందు కూడ మా ఇండస్ట్రీ, మా వ్యాపారస్థులందరిని రైతులను, చల్లగా కాపాడాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమం లో గుజ్జ ప్రభాకర్ రావు, దుబ్బ రమేష్, వద్నాల మల్లయ్య, యిరుకుల్ల రమేష్, పబ్బ విశ్వ ప్రసాద్, సింగిరికొండ మాధవ్ శంకర్,బండారి దామోదర్, శివకుమార్, తక్కళ్లపల్లి యుగేందర్ రావు వరంగల్, హన్మకొండ రైస్ మిల్లర్స్ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

# “సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యత”

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యత అని,వరంగల్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.రోడ్డు ప్రమాదాలను నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చర్యలలో భాగంగా, “అరైవ్ అలైవ్” (ూతీతీఱజవ-ూశ్రీఱజవ) కార్యక్రమాన్ని నేటి నుండి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.







# ప్రతిష్టాత్మకంగా వరంగల్ పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలు

## - పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు వెల్లడి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలను ఈ నెల 29న ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. బుధవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 1955 సంవత్సరం నుంచి ప్రస్తుత విద్యార్థుల వరకు 70 సంవత్సరాల కాలానికి చెందిన పూర్వ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆత్మీయ సమ్మేళనంగా ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకలు పూర్వ విద్యార్థులందరికీ చిరస్మరణీయంగా నిలిచే విధంగా, కన్నుల పండుగలా జరుగనున్నాయని తెలిపారు. కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు దేశ విదేశాలలో వివిధ ఉన్నత స్థానాల్లో స్థిరపడి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారని ఆయన అన్నారు. ప్రస్తుతం కళాశాల నూతన భవన నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, అందరికీ అనుబంధమైన పాత కళాశాల భవనం వచ్చే 5 సంవత్సరాల నాటికి అందుబాటులో వుండదని ఆ నేపథ్యంలో, ఆనాటి తరగతి గదులు, స్నేహాలు, అనుభవాలను మరోసారి స్మరించుకునే అరుదైన అవకాశంగా ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని పూర్వ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ వేడుకల ద్వారా పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్ తరాల విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచే




విధంగా కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. రాష్ట్రం నలుమూలలతో పాటు దేశ విదేశాల నుండి కూడా పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ హాజరై ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కోశాధికారి ఆనంద్ కుమార్, మహిళా కార్యదర్శి జయశ్రీ, ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి, ఈ. శ్రీనివాస్ రావు, మహేందర్, దొడ్డిపల్లి కుమార్, బాల్నే భావన రిషి, గన్ను సురేందర్, శశి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ భద్రకాళి ఆలయంలో రచ్చ రవి సందడి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని భద్రకాళి ఆలయంలో ప్రముఖ నటుడు రచ్చ రవి సందడి చేశారు. బలగం సినిమాతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న రవి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను వరంగల్ వాసిగా ఉండటం ఎంతో గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తనకు ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటీవల సిద్దిపేటలో షూటింగ్ నిమిత్తం వెళ్లిన తాను, అక్కడి నుంచి ప్రత్యేకంగా వరంగల్‌కు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. తాను ఎప్పుడైనా సినిమా షూటింగ్‌ల కోసం బయటకు వెళ్లినా, తిరిగి వచ్చినప్పుడు తప్పకుండా భద్రకాళి ఆలయాన్ని దర్శించుకోవడం తనకు ఆనవాయితీగా మారిందని చెప్పారు. తన తల్లిదండ్రులు కూడా వరంగల్‌లోనే నివసిస్తున్నారని, వారిని కలిసేందుకు వచ్చిన ప్రతిసారి అమ్మవారిని దర్శించుకుని తన కోరికలను విన్నవించుకుంటానని వెల్లడించారు. రచ్చ రవి ఆలయానికి రావడంతో భక్తులు ఆయనతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపగా, ఆలయ ప్రాంగణం కొంతసేపు సందడిగా మారింది.



# బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన

## - డాక్టర్ వన్నాల వెంకటరమణ ని సన్మానించిన బిజెపి - వర్ధన్నపేట మండల శాఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 సమోరప్ (ముగింపు) కార్యక్రమం మండల అధ్యక్షురాలు కొండేటి అనిత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ నూతనంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన తర్వాత మొదటిసారి వర్ధన్నపేట మండలానికి విచ్చేసినందున వారిని మర్యాదపూర్వకంగ సన్మానించినారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జన సంఘం నుండి 1951 నుండి ఇప్పటివరకు దినదిన ప్రవర్తమానంగా ఎలా ఎదిగిందో అప్పటినుండి ఇప్పటివరకు పార్టీ ఎదుగుదలకు కృషి చేసిన నాయకుల గురించి కొనియాడారు. గతంలో బిజెపి నుండి మొట్టమొదటిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అటల్ బీహార్ వాజ్పేయి నుండి ఇప్పటి మన ప్రధాని నరేంద్ర మోడీ వరకు జాతీయ దృక్పథంతోని దేశమంతా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ సమాన భవంతో చూస్తూ దేశాన్ని ఐక్యతగా ఉంచుతూ వికసిత్ భారత్ గా మార్చేందుకు 2047 వరకు ప్రపంచంలోనే మన దేశాన్ని అగ్రగామి దేశంగా నిలబెట్టేందుకు దేశాన్ని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇలాంటి పార్టీలో భాగమైనందుకు మనమందరం అదృష్టవంతులుగా భావిస్తూ మన వంతు కృషిగా నరేంద్ర మోడీ బాటలో నడుస్తూ పార్టీ సిద్ధాంతాలను అవగాహన చేసుకుని సుశిక్షితులైన కార్యకర్తలుగా ఈ శిక్షణలో నేర్చుకున్న ప్రతి దానిని ఆచరిస్తూ పార్టీని బలోపేతం చేయాలని రానున్న అసెంబ్లీ



ఎలక్షన్లలో జిల్లాలోనే మన నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, ప్రశిక్షణ అభియాన్ సహ కన్వీనర్ గార్లపాటి మంజులారెడ్డి, ఎస్సీ మచ్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మైసా రాములు, కట్రియాల సర్పంచ్ రాయపురం రమ్య/రాజు, నాంపల్లి యాకయ్య, తేజ నాయక్, అడుపరాజు, సోమిరెడ్డి, శ్రీరాముల సంపత్ ,నక్క రవి, గిరి మున్సిపాలిటీ ఎన్నికలలో కౌన్సిలర్ గా పోటీ చేసిన ప్రతి ఒక్కరు బూతు స్థాయి నుండి వివిధ స్థాయిలలో బాధ్యతలు గల కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక లో బాగంగా

- మెగా మెడికల్ క్యాంప్.
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఖిల్లా వరంగల్ బుధవారం రోజు ఉదయం ఫోర్ట్ వరంగల్ ప్రభుత్వ ధవాఖాన ( అర్బన్ హెల్త్ సెంటర్) నందు స్పెషల్ మెడికల్ క్యాంపు స్థానిక డాక్టర్ సుధా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలు నివసించే ఈ ప్రాంతంలో వైద్య నిపుణులు ఆర్థోపెడిక్స్,డెంటల్, ఆప్థోమలజీ, పీడియట్రిక్స్,అబ్సటీరిక్ గైనాకలజీ, జనరల్ మెడిసిన్.తదితర డాక్టర్లు పాల్గొనడం అందరికి పరీక్షలు నిర్వహించడం, అలాగే ఉచితంగా మందులు అందించినందుకు వారికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డాక్టర్స్ ఎన్, శ్రీదేవి, డా, రమ్య, డా, అక్షిత, డా, ఐశ్వర్య, డా, కే.దివ్య రావు, డా, వంశీ, డా,సీహెచ్ కార్తీక్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది మాధవ్, శిరీష, అబిలాష్, ఏఎన్ ఎం లు భవాని, రాణి, ప్రణీత, యాస్మిన్,అయేషా లతో పాటు ఆశాలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్, డీజిల్ కొరత లేదు వదంతులను నమ్మవద్దు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని వరంగల్ సీపీ స్పష్టం చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల వల్ల ప్రజలు ఆందోళనకు గురై ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకుంటున్నారని తెలిపారు.దీంతో అనవసర రద్దీ ఏర్పడి సరఫరా వ్యవస్థకు అంతరాయం కలుగుతున్నదని పేర్కొన్నారు. వరంగల్ కమిషనరేట్ అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని చెప్పారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని స్పష్టం చేశారు.ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని, అలా చేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తుల కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి

- వ్యక్తి కి తీవ్ర గాయాలు....

## ఖమ్మం తరలింపు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలైన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన షేక్ ఇమాంసాహెబ్ (40) అనే వ్యక్తి బుధవారం ఇంట్లో కొబ్బరికాయలు కోసేందుకు చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి జారి పడ్డాడు. దీంతో సదరు వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. ఘటనా స్థలం లో 108 సిబ్బంది ఈయంటీ వెంకట్, పైలెట్ పాలడుగు రామకృష్ణ ప్రధమ లు ప్రధమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.



# 2026-2027 సం.రానికి రూ. 1040.58 కోట్ల అంచనాలతో బల్దియా బడ్జెట్ ఆమోదించిన బల్దియా కౌన్సిల్

- హన్మకొండ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జ్ కమిషనర్ ను సత్కరించిన మేయర్, కార్పొరేటర్లు.

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త**

వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ రూ.1040కోట్ల 58 లక్షల 75 వేల అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలక వర్గం ఆమోదించింది.బల్దియా అకౌంట్స్ అధికారి శివ లింగం బడ్జెట్ అంచనాలను వెల్లడించగా మెజారిటీ సభ్యులు అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది.202627 ఆర్థిక సంవత్సరానికి మొత్తం బడ్జెట్ కేటాయింపు రూ. 1,040 కోట్ల 58 లక్షల 75 వేలఅంచనాలతో రూపొందించి ఆమోదం పొందిన బడ్జెట్ లో ఛార్జ్ వ్యయం రూ. 204.92 కోట్లు కాగా, ఇతర నిర్వహణ వ్యయం కోసం రూ. 67.96 కోట్లు కేటాయించబడింది. సాధారణ నిధి నుండి వివిధ అభివృద్ధి (మూలధన) పనుల కోసం రూ.75.55 కోట్లు ప్రతిపాదించగా, రూ. 75 లక్షలు మిగులు వ్యయం గా చూపించబడింది. అలాగే, మూలధన వ్యయం కోసం రూ. 691.40 కోట్లు కేటాయించడం జరిగింది.
ఇందులో రూ.349 కోట్ల 19 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.685 కోట్ల 20 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 620 కోట్లు డిపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు.బల్దియా స్వంత ఆదాయం ద్వారా వచ్చే రూ. 349 కోట్ల 19 లక్షలలో 100 కోట్ల రూపాయలు సిబ్బంది జీత భత్యాలు, 40 కోట్ల 75 లక్షల 50 వేల రూపాయలు పారిశుద్ధ్య నిర్వహణకు, 29 కోట్ల 5 లక్షల రూపాయలు విద్యుత్ చెల్లింపులకు, 34 కోట్ల 91 లక్షల 88 వేల రూపాయలు గ్రీన్ బడ్జెట్ కు, 36 కోట్ల 15 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ విభాగానికి, 30 కోట్ల 41లక్షల రూపాయలు సాధారణ నిర్వహణకు కోటి 40 లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ కోసం కోటి 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగామేయర్ మాట్లాడుతూ సభకు విచ్చేసిన గౌరవ అతిథులు, అధికారులు, గౌరవ కార్పొరేటర్లందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా రాబోయే శ్రీరామనవమి పర్వదిన శు భాకాంక్షలు అందరికీ తెలియజేస్తున్నాను.
బుధవారం మనం ఆమొందించుకొన్న 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్ వరంగల్ నగర భవిష్యత్తును నిర్మించే ఒక దిశానిర్దేశకగా నిలుస్తుంది. ఈ సందర్భంగా ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, అభివృద్ధి పట్ల నిబద్ధతను ప్రత్యేకంగా అభినందించాలి.గత మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు స్ట్రాం వాటర్ డ్రైన్ ప్రాజెక్టులకు రూ. 5,725.40 కోట్ల భారీ నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డితో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోది కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇందుకు సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, రాష్ట్ర దేవదాయ, అటవీ, పర్యావరణ శాఖా మాత్యులు కొండాసురేఖకి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) కి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ కి, పార్లమెంటు సభ్యులు కడియం కావ్యకి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్యకి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి, వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్రెడ్డి కి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరికి, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు కి వరంగల్ నగర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.




యూజీడి ప్రాజెక్ట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పానికి నిదర్శనం. ఇది సాధారణ నిర్ణయం కాదు, నగర ప్రజల సమస్యలను అర్థం చేసుకుని తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం. ఈ ప్రాజెక్టు అమలు ద్వారా వరంగల్ నగర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ తరహాలో వరంగల్ నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునిసిపల్ రంగానికి భారీగా నిధులు కేటాయించ బడు తున్నాయి. వరంగల్ నగరానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయడం జరుగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయ నిధుల కింద మునిసిపల్ కార్పొరేషన్‌కు రూ. 25 కోట్లు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ కింద రూ. 12 కోట్లు ఇటీవల మంజూరు చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర బడ్జెట్‌లో మునిసిపల్ శాఖకు కేటాయించిన నిధుల నుండి వరంగల్ నగరానికి మరిన్ని నిధులు అందించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించడం అభినందనీయం. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరంగల్, హనుమకొండ నగరాల అభివృద్ధికి రూ. 225.53 కోట్లతో పలు పనులు చేపట్టడం జరిగింది. ఈ అభివృద్ధి కార్యక్రమాల వెనుక ముఖ్యమంత్రి దూరదృష్టి, పట్టుదల స్పష్టంగా కనిపిస్తోంది.నేడు ఆమోదించుకున్న బడ్జెట్ వరంగల్ నగర చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్‌గా చెప్పవచ్చు. నగరం లోని 66 డివిజన్లలో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించ బడుతున్నాయి. మన పాలకవర్గం ప్రజలపై ఎలాంటి పన్నుల భారం మోపకుండా మౌలిక సదుపాయాలు అందించేందుకు కట్టుబడి ఉంది. ముఖ్యంగా త్రాగు నీటి సరఫరా విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నాము. ధర్మసాగర్ రిజర్వాయర్‌లో రాబోయే మూడు, నాలుగు నెలలకు సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఎక్కడైనా నీటి సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.ఈ బడ్జెట్ వరంగల్ నగర అభివృద్ధికి ఒక దిక్సూచి లాంటిది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా ఒక ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని విశ్వసిస్తున్నాను. ఈ బడ్జెట్ కు ఆమోదం తెలిపినందుకు గౌరవ కార్పొరేటర్లకు ధన్యవాదాలు తెలుపుతూ వరంగల్ నగర అభివృద్ధికి సహకరించాలని కోరుకుంటు న్నాను.బల్దియా కమిషనర్ గా విశిష్ట సేవలు అందించి హన్మకొండ కలెక్టర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ను నగర మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ లు శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా కలెక్టర్/బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ డిప్యూటీ మేయర్ రిజ్వాన శమిమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల వివక్ష కు వ్యతిరేకంగా...

- కదంతొక్కిన కలం కార్మికులు
- ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి
- జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్
- విజయవంతంగా ఛలో హైదరాబాద్
- వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన
- టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపకుడు మామిడి సోమయ్య
- టీబ్ల్యూ జేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల
- కోశాధికారి అరవేపల్లి నగేష్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి 25:**

జిల్లా కేంద్రం నుండి చలోహైదరాబాద్ జర్నలిస్టుల పై వివక్షతను విడనాడాలని ఐ & పి ఆర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా యూనియన్ సభ్యులు జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు




కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు.ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతంఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య మరియు రామకృష్ణ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య రామకృష్ణ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 33 జిల్లాల్లో ఉన్న అధ్యక్ష కార్యదర్శులు జర్నలిస్టులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. వారిలో కొంతమంది మాట్లాడుతూ జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులుఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఫెడరేషన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు, నగర సభ్యులు వేముల కొండ రమేష్ , మామిడాల వీరబాబు వి ఆర్ ఎం వెంకట్ కప్పల మధు గోపాలకృష్ణ ,కిరణ్ పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

# శ్రీ గోవిందరాజుల స్వామి గుట్ట ప్రాంగణంలో జరిగే

- శ్రీరాముని కళ్యాణం ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రసిద్ధ శ్రీ గోవిందరాజుల గుట్ట ప్రాంగణం నందు శ్రీరామ నవమి స్వామివారి కల్యాణ మహోత్సవాల గోడపత్రికలను ఆలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర రావు అధ్యక్షతన పాలక కమిటీ చైర్మన్ మరిపెల్లి సంజీవరావు సారధ్యంలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ ,మాజీ కార్పొరేటర్ జారితి రమేష్, స్థానిక నాయకులు చింతాకుల సునీల్, మీసాల ప్రకాష్, గోడపత్రికలను ఆవిష్కరించారు ,ఈ గోవిందరాజస్వామి కళ్యాణ మహోత్సవాలు అష్టమి అనఘ దత్త వ్రతంలో మొదలుకొని అర్చక స్వాములు గుట్టపై స్వామి వారి నిత్య కైఖర్యం ప్రసాద నివేదనములతో మొదలుకొని స్వామివారికి అధ్యయన ఉత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగుతున్నాయి , కార్యక్రమంలో ధర్మకర్తలు యాట సత్యనారాయణ గూడ శారద, ఉల్లపల్లి రామకృష్ణ, నాగరాజు, లక్ష్మణ్ స్వామి, అర్చక స్వాములు ఆలయ ప్రధాన అర్చకులు వారియోగుల శ్రీనివాస స్వామి, స్థానాచార్యులు వేణు స్వామి, శ్రీనివాస్ స్వామి, గోవిందు స్వామి, జగన్నాథం, వేణు స్వామి, కిరణ్ స్వామి, అరుణ్ స్వామి, హేమంత్ స్వామి, రామస్వామి, ప్రసాద్ స్వామి, మొదలగు



అర్చక బృందం స్థానిక మహిళా మణులు ధనలక్ష్మి, అరుణ, వాణి ,సుజాత ,శ్రీదేవి ,స్వాతి ముదిరాజ్ రథసారథులు పరిష శ్రీనివాస్, ఆదినారాయణ, మహేష్, సురేష్ ,శ్రీను, అరుణ్, శివ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తుల సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు పై మాక్ డ్రిల్

## - పర్యవేక్షించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువులో బుధవారం ముందస్తు వరద సహాయక చర్యల పై సమగ్ర మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం సమన్వయంతో, జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమం వరద పరిస్థితుల్లో రక్షణ చర్యలు, శాఖల మధ్య సమన్వయం, స్పందన సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా , మాక్ డ్రిల్ లో వరదలో చిక్కుకున్న బాధితులను రక్షించే విధానాలను ప్రదర్శిస్తూ రెస్క్యూ బోట్లు, లైఫ్ జాకెట్లు, తాళ్ల సహాయంతో రక్షణ వంటి పద్ధతులను చూపించారు. మొత్తం 12 శాఖలుఅగ్నిమాపక, పోలీస్, వైద్య, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర విభాగాలు చురుకుగా పాల్గొన్నాయి. మొత్తం 187 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తు సమయంలో సమన్వయం, తక్షణ స్పందన, ప్రజల అవగాహన అత్యంత కీలకమని పేర్కొ న్నారు. మాక్ డ్రిల్ ద్వారా ప్రజల రక్షణపై అవగాహన ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను ఎలా సురక్షితంగా రక్షించాలో తెలియజేయడానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని

మాక్ డ్రిల్‌ల ద్వారా ప్రజల్లో అప్రమత్తత పెంపొందించడం ముఖ్యమని తెలిపారు. విపత్తు సంభవించినప్పుడు భయపడ కుండా, సరైన చర్యలు తీసుకుంటే ప్రాణ నష్టం తగ్గించవచ్చని ఆయన అన్నారు.

మాక్ డ్రిల్ ద్వారా కలిగిన అవగాహన:

ప్రమాద సమయంలో వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలే విధానం

వరదలు, తుఫానుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు. చిక్కుకుపోయిన వారిని రక్షించే పద్ధతులు. అత్యవసర సేవలను ఎలా సంప్రదించాలి అనే సమాచారం. గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించే విధానం తదితర వాటి పై అవగాహన, ఇటువంటి మాక్ డ్రిల్‌లు ప్రజలకు ప్రత్యక్ష అనుభవాన్ని అందించి, విపత్తుల సమయంలో సమర్థంగా స్పందించే సామర్థ్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను, ఆస్తులను రక్షించుకోవచ్చని సూచించారు.

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణ రక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఇటువంటి మాక్ డ్రిల్‌ల ద్వారా ప్రజలకు , అధికారులకు విపత్తు సమయంలో ఎలా స్పందించాలో స్పష్టమైన అవగాహన కలుగుతుందని తెలిపారు.





అలాగే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వేగవంతంగా స్పందించి ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి, విపత్తుల సమయం లో ఎలా ఎదుర్కోవాలో ముందుగానే అవగాహన కలిగివుండి అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.

ఈ మాక్ డ్రిల్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఏఎస్పి చైతన్య రెడ్డి, డిప్యూటీ కమాండర్ డోల్ సింగ్, ఎన్.డి.ఆర్ బృందం, జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్, ఆర్డీవో వీణ , తహసిల్దార్ హిమబిందు వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్ష స్వాములకు సేవ చేయడం. మాకు ఇచ్చిన వరం





**- హనుమాన్ దీక్ష స్వాములకు బిక్ష కార్యక్రమం నిర్వహించిన చల్మెడ**

**- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ జోడి ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం లిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావుకి ఆలయ అధికారులు, పూజారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం గావించారు. అనంతరం హనుమాన్ దీక్ష స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయంగా హనుమాన్ దీక్ష స్వాములకు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక హనుమాన్ దీక్ష స్వాములు నియమ నిష్టలతో మాల ధరించి ఆంజనేయస్వామిని ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచి, పాదయాత్ర చేసి స్వామివారి సేవలో తరిస్తుండడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. స్వామి వారి మాలను ధరించి కొలిచిన వారి కుటుంబాలను ఎప్పుడూ చల్లగా చూస్తారని ఆయన తెలిపారు. జోడి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో దీక్షాపరులకు సేవ చేసే భాగ్యం లభించడం కూడా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ భీక్షా కార్యక్రమానికి తరలివచ్చిన హనుమాన్ స్వాములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన మహేష్, ఈర్నాల రాజు, నాయిని రవి, నాగారం బాలరాజు, సీనియర్ నాయకులు ఆర్ సి రావు, రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సిరిగిరి చందు, వాసాల శ్రీనివాస్, నీలం శేఖర్, సుంకపాక రాజు, నరాల దేవేందర్, రంగు రాములు, పబ్బ మహేష్, పోతు అనిల్ కుమార్, సాయి, సందీప్, మధు, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్ మల్లేశం, నాయకులు బొల్లారం తిరుపతి, ఆరే మహేందర్, శివతేజ, తదితరులు ఉన్నారు.

# పోక్సో కేసులో నేరస్తుని కి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష జరిమానా విధింపు

**- నిజాంసాగర్ పోలీసుల కృషితో నేరస్తుడికి శిక్ష సాక్ష్యాలతో నిరూపిత న్యాయం- చిన్నారులపై దారుణాలకు తావులేదు చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు**

**- నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తేదీ 06.05.2023 న మధ్యాహ్నం సమయంలో నిజాంసాగర్ మండల గ్రామానికి చెందిన ఫిర్యాదురాలు సంత నిమిత్తం పిట్లంకి వెళ్లగా, ఆమె 17 సంవత్సరాల మైనర్ కూతురు ఇంటి వద్దనే ఉన్నది. సాయంత్రం సుమారు 6 గంటలకు ఫిర్యాదురాలు ఇంటికి తిరిగి వచ్చి చూడగానే ఆమె కూతురు కనిపించలేదు. ఇంటి పరిసర ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో వెతికినా ఎటువంటి సమాచారం లభించకపోవడంతో నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**కేసు వివరాల్లోకివెళ్తే..**

నిజాంసాగర్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన నిందితుడు ఎర్రోళ్ల శేఖర్, అప్పటికే వివాహితుడు అయినప్పటికీ, అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలికపై కన్నేసి, ఆమె కుటుంబానికి ఆస్తి ఎక్కువగా ఉన్నదని గమనించి, ఆ ఆస్తి దక్కించుకోవాలనే ఉద్దేశంతో పన్నాగం పన్నాడు. ఈ క్రమంలో నిందితుడు బాలిక ఫోన్ నెంబర్ సంపాదించి, తరచూ మాట్లాడుతూ నమ్మకం కలిగించి, ఎవ్వరూ లేని సమయంలో మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడినాడు. తదుపరి, తేదీ 06.05.2023 న మధ్యాహ్నం బాధితురాలి తల్లి పిట్లం మార్కెట్‌కు వెళ్లిన విషయం తెలుసుకుని, ఇంటికి వచ్చి మాయమాటలు చెప్పి మైనర్ బాలికను తనతో తీసుకెళ్లి, వర్ని మండలంలోని బడాపాడ్‌కు తీసుకెళ్లి బలవంతంగా తాళి కట్టినాడు. అనంతరం బాధితురాలిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినాడు. మిస్సింగ్ బాలిక ఆచూకీ తెలిసిన తర్వాత నిందితుడి నేరం బయటపడగా మైనర్ అని తెలిసి కూడా ప్రేమ, వివాహం పేరుతో మోసం చేసి లైంగిక దాడికి పాల్పడినందుకు వెంటనే పాక్సో చట్టం కిందకు మార్పు (అల్టరేషన్) చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తదుపరి నేరాన్ని నిరూపించడానికి అవసరమైన అన్ని బలమైన సాక్ష్యాధారాలను సేకరించి, నిందితుడిపై కోర్టులో అభియోగపత్రం (చార్జ్‌షీట్) దాఖలు చేయడం జరిగింది. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి డా. సిహెచ్.వివిఆర్. వరప్రసాద్ కేసు రుజువు అయిందని తేల్చి, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 30,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసును సమర్థంగా విచారణ చేసిన అప్పటి నిజాంసాగర్ ఎస్‌హెచ్‌ఓ ఎన్. రాజు, బాన్సువాడ డీఎస్పీ కె. జగన్నాథ రెడ్డి, పోలీసు తరఫున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. శేషు, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ శివకుమార్, సీఐ తిరుపయ్య, డీఎస్పీ బి. విట్టల్ రెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ శ్రీకాంత్ లని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఖూఎజ)ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి సేవల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో శుభ్రత, వైద్య సిబ్బంది సమయపాలన, రోగుల పట్ల వ్యవహార శైలి వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వైద్యాధికారి సాయి ఈశ్వరి, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్ట్రార్ డిసిఓ జిల్లా అధ్యక్షతన సర్వ సభ్యసమ వేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ నాంపల్లి, మండలం వేములవాడ యొక్క సర్వసభ్య సమావేశం పర్సన్ ఇంచార్జ్ బి.రమాదేవి అసిస్టెంట్ రిజిస్ట్రార్ డిసిఓ రాజన్న సిరిసిల్ల అధ్యక్షతన నిర్వహించబడినది ఇట్టి కార్యక్రమంలో సంఘ మాజి అధ్యక్షులు భీరెడ్డి సల్మారెడ్డి 5వ మరియు 6వ వార్డు కౌన్సిలర్లు శ్రీ వాసాల లావణ్య శ్రీనివాస్ కాశ శ్రీనివాస్ మరియు సంఘ గౌరవ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# అనుపురం అంగన్వాడి కేంద్రంలో ఏఎల్ఎంఎస్సి కమిటీ మీటింగ్

## - ముఖ్య అతిథిగా సర్పంచ్ శేర్ల రాజేశ్వరి అధ్యక్షతన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సుప్రవైజర్ అదేశాల మేరకు సర్పంచ్ శేర్ల రాజేశ్వరి అధ్యక్షతన ఆరోగ్య లక్ష్మీ కమిటీ సమావేశం నిర్వహించినారు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విమల ఉజ్వల ఆశ వర్కర్ రాజమణి సిఏ తాంద్ర రజిత కమిటీ సభ్యులు నాంపల్లి శ్రీజ కిశోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## వట్టేంల అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రాసన గర్భిణీలకు శ్రీమంతలు

- ముఖ్య అతిథిగా సర్పంచ్ రంగు వెంకటేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని వట్టేంల అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు సర్పంచ్ రంగు వెంకటేష్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన చేసి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ మోహన్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాలు ఉమా వార్డు సభ్యులు విఓ అధ్యక్షులు అంగన్వాడి టీచర్ మంద జ్యోతి తల్లులు ఆయా రమ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




## బార్ కౌన్సిల్ సభ్యుడికి ఘన సన్మానం

- శాలువాతో సన్మానించిన న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికై, తొలిసారిగా వేములవాడ బార్ అసోసియేషన్‌కు విచ్చేసిన జి కిరణ్ కుమార్ ను బుధవారం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం శాలువాతో ఘనంగా సన్మానించి, రాజన్న చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.





## కోటగిరి గ్రామంలో విరాట్ హిందూ సమ్మేళ కార్యక్రమం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రారంభించారు

**కోటగిరి, మార్చి 26, నీలగిరి వార్తా ప్రతినిధి.**

కోటగిరి మండలంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో హిందూ సమ్మేళ కార్యక్రమం కు రావాలని కోటగిరిలో ఉన్నటువంటి స్కూల్ యజమాన్యం యశ శ్రీ అనిల్ గారిని శ్రీ వేద స్కూల్ రవి గారిని వివేకానంద స్కూల్విరాట్ హిందూ సమ్మేళ కార్యక్రమం కు రావాలని కోటగిరిలో ఉన్నటువంటి స్కూల్ యజమాన్యం యశశ్రీ అనిల్ సార్ గారిని శ్రీ వేద స్కూల్ రవి సార్ గారిని వివేకానంద స్కూల్ పసి సార్ హనుమంతరావు సార్ గార్లని ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది మరియు విరాట్ హిందూ సమ్మేళనం కొరకు వివిధ గ్రామాలకు బస్సులు పంపీయడం కోసం వారిని అడగడం జరిగింది వారు సహకరిస్తామని తెలియజేయడం జరిగింది వారందరికీ కూడా సమితి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు పసి హనుమంతరావు గార్లని ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది మరియు విరాట్ హిందూ సమ్మేళనం కొరకు వివిధ గ్రామాలకు బస్సులు పంపీయడం కోసం వారిని అడగడం జరిగింది. గ్రామంలో హిందువాలు వారు సహకరిస్తామని తెలియజేయడం జరిగింది. వారందరికీ కూడా సమితి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ముందస్తు హౌజ్ అరెస్టు

- గిరిజన వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్
- బడ్జెట్ సాక్షిగా నయవంచనపై మార్చి 25న అసెంబ్లీ ముట్టడి..
- కాంగ్రెస్ ప్రభుత్వం పై "నగారా భేరి" మోగించనున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ గిరిజనుల పాలిట శాపంగా మారిందని, ఇది పూర్తిగా "ప్రజా వ్యతిరేక బడ్జెట్" అని లంబాడి హక్కుల పోరాట సమితి నిప్పులు చెరిగింది. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ గొప్పగా ప్రకటించిన 'ఎస్సీ, ఎస్టీ చేవెళ్ల డిక్లరేషన్' అటకెక్కిందని, గిరిజనులను నిండా ముంచడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపకల్పన జరిగిందని రాష్ట్ర కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

అంకెలేమో వేల కోట్లు.. ఖర్చు చేసేది మాత్రం శూన్యం!

గిరిజనులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గిరిజనులకు ఇచ్చిన హామీలన్నీ ఆరు నెలల్లోపు అమలు చేస్తామని చెప్పి మూడో ఏడాది బడ్జెట్లో కూడా ఇచ్చిన ఏ ఒక్క హామీకి కూడా నిధులు కేటాయించకుండా 40 లక్షల మంది గిరిజనులను దగా చేసిందన మాలోత్ జబ్బార్ నాయక్ నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంబాడి హక్కుల పోరాట సమితి ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి కేవలం 7,937 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందని ఆరోపించారు. ఈ నిధులతో గిరిజనులకు చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన 15 రకాల హామీలకు 25 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా ఈ ఆరా కోరా నిధులతో హామీలను ఎలా అమలు చేస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూడో ఏడాది సైతం ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం పై గిరిజనులు తిరగబడాలని పిలుపునిచ్చారు. గత రెండు ఏడాది బడ్జెట్లో గిరిజనుల సంక్షేమానికి 10,158 కోట్లు కేటాయించగా కేవలం 3,700 కోట్లు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన 6 వేల కోట్ల రూపాయలను దారి మళ్ళించి లూటీ చేసిందన్నారు. ప్రస్తుత బడ్జెట్లో సైతం గిరిజనులకు కీలకంగా అభివృద్ధికి ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు తగ్గించి కాంట్రాక్టర్ల ప్రయోజనాలను కాపాడే రంగాల్లో మాత్రం పెంచి గిరిజనులకు బాగా పెంచామని గొప్పలు చెబుతోందని తీవ్రంగా విమర్శించారు.

ప్రస్తుత బడ్జెట్లో కేటాయించిన 7,937 కోట్లలో గిరిజనులకు దశాబ్దాలుగా రుణాలు అందించే ట్రైకార్ సంస్థకు గతేడాది 300 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం సమస్తను పూర్తిగా రద్దు చేసే కుట్ర చేస్తోందని అన్నారు. గిరిజన యువ వికాసం పేరుతో గతేడాది 1360 కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా గిరిజన యువతకు మోసం చేసిందన్నారు. ఈ ఏడాది కేటాయించిన 1310 కోట్లను ఖర్చు చేస్తుందనే గ్యారెంటీ లేదన్నారు. ఐటీడీఏ లభివృద్ధికి గతేడాది 75 కోట్ల కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. గిరిజన గూడేలు తండాల గ్రామపంచాయతీలు, ఆవాసాల మౌలిక సదుపాయాల పేరుతో గతేడాది 600 కోట్ల రూపాయల కేటాయించగా ఖర్చు చేయకుండానే అంతే మొత్తాన్ని తిరిగి కేటాయించి అంకెల గారడికి పాల్పడిందన్నారు. గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని శాఖల్లో కేటాయించే గిరిజన సబ్ ప్లాన్ నిధులను గత ఏడాది 17168 కోట్ల రూపాయలు కేటాయించగా ప్రస్తుత బడ్జెట్లో 15,274 కోట్లు కేటాయించిందన్నారు. ఈ నిధులను ఖర్చు చేయకుండానే ఖర్చు చేసినట్టు దొంగ లెక్కలు రాసి తిరిగి బడ్జెట్లో అవే అంకెలను చూపి గిరిజనులను మోసం చేస్తోందని అన్నారు.

**తీరని అన్యాయం.. పక్కన పెట్టిన హామీలు!**

:-ఆరు గ్యారంటీల పేరుతో ఊదరగొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గిరిజనుల ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని సమితి ఆవేదన వ్యక్తం చేసింది. ప్రధానంగా:

రాజకీయ వివక్ష: రాష్ట్ర క్యాబినెట్‌లో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం గిరిజన సమాజాన్ని అవమానించడమే.

నిర్లక్ష్యం: సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలన్న డిమాండ్‌ను తుంగలో తొక్కారు.

రెవెన్యూ గ్రామాలు: గిరిజన తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా మార్చే ప్రక్రియలో ప్రభుత్వం మౌనం వహించడం వెనుక అంతర్యమేమిటి?

చేవెళ్ల డిక్లరేషన్:- అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న డిక్లరేషన్ హామీలు ఇప్పుడు గాలికి వదిలేశారని నాయకులు విమర్శించారు.

ఇది గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే బడ్జెట్. నిధులు ఇవ్వకుండా, నీతులు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గిరిజన బిడ్డలు తగిన బుద్ధి చెబుతారు."

**మార్చి 25న చలో అసెంబ్లీ! ముట్టడి**

ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా "లిలంబాడీ నగరా భేరి"లంబాడి హక్కుల పోరాట సమితి(రాన్చూరా), సేవాలాల్ సేన, బంజారా సేవా సంఘం సంయుక్తంగా పోరాటాన్ని ఉధృతం చేశాయి. మార్చి 25న అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చాయి. ఈ ముట్టడిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజనులు సంఘాలు గిరియన విద్యార్థి సంఘాలు, గిరిజన ఉద్యోగ సంఘం, గిరిజన మహిళా సంఘం, అన్ని పార్టీల నాయకులు, బంజారాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రాన్చూరా పిలుపునిచ్చింది. తమ డిమాండ్లు నెరవేరే వరకు, చేవెళ్ల గిరిజన డిక్లరేషన్ అమలు చేసే వరకు విశ్రమించేది లేదని, గిరిజనులు అసెంబ్లీని స్తంభింపజేస్తామని నాయకులు హెచ్చరించారు. లంబాడి ప్రజలు ప్రతి ఒక్కరు ప్రతి ఇంటి నుండి ఒకరు ప్రతి తండా నుండి తండోపతండాలుగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మమ్మల్ని ముందస్తూ హౌస్ అరెస్ట్ చేసిన మీరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము.







## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త






- డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 84 మంది మందు బాబులకు జరిమానాలు.
- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 84 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా17 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 46 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన 21 మందికి ఒక్కొక్కరికి 4000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్ఐ రామ్మోహన్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కై నియోజకవర్గంలో బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల పరంగా బూత్ ఎజెంట్ల నియమాకంకై ఆర్డీఓ సూచన

- భారత దేశంలో ఎక్కడైన ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే ప్రభుత్వ కార్యక్రమం త్వరలో ప్రారంభం!
- ఆర్ వి రాధాబాయి ఆర్డీఓ వేములవాడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయి ప్రభుత్వ సూచనల మేరకు వేములవాడ నియోజకవర్గం స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశాన్ని నిర్వహించారు.భారత దేశంలో ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న ఉద్దేశ్యంతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక ఓటర్ల సవరణ పేరిట త్వరలో కార్యక్రమం చేపట్టబోవుచుండేనని అందుకు గాను మన వేములవాడ నియోజకవర్గం స్థాయిలో నున్న 262 పోలింగ్ కేంద్రాల్లో ప్రభుత్వ పరంగా ప్రతి పోలింగ్ బూత్ కు ఒకరి చొప్పున 262 మందిని బూత్ లేవల్ అధికారులను నియమించడం జరిగింధని ఆర్డీఓ శ్రీమతి రాధా బాయి మేడం మాట్లాడుతూ అన్నారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నుండి ప్రతి బూతుకు ఒకరు చొప్పున 262 బూతులకు బూత్ లేవల్ ఎజెంట్స్ బిఎల్ఏ ను అన్ని వివరాలతో త్వరగా తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల నేతలను ఆర్డీఓ కోరారు. సమావేశంలో వి.నిత్యానందరావు కాంగ్రెస్, పొలాస నరేందర్ బీఆర్ఎస్ పిన్నింటి హన్మాండ్లు బీజేపి,చింతలకోటి రామస్వామి గౌడ్ టీడిపి,తహసీల్దార్ ఎ.జయంత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు .



# ఆశాజ్యోతి ధర్మ భిక్షం 15 వర్ధంతి సభకు జయపదం చేయండి

**కోటగిరి, మార్చి 25,**

**గిలగిరి వార్త ప్రతినిధి**

కోటగిరి మండలంలోని గీత కార్మికులారా గౌడ కులస్తులారా మిత్రులారా అందరికీ గురువారం రోజున కల్లుగీత కార్మికుల కుటుంబాల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ బిక్షం 15 వ వర్ధంతి సభ కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం భవనంలో ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం. జరుగుతుంది గీత కార్మికుల కుటుంబాల కోసం తన ఊపిరి ఉన్నంతవరకు పోరాడిన మహనీయుడు కామ్రేడ్ ధర్మం బిక్షం మహానీయుడికి నివాళులర్పించినందుకు కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలంలో ఉన్న గీత కార్మికులు గౌడ కులస్తులు అందరూ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయగలరని నా యొక్క విజ్ఞప్తి గమనిక మీకు ఎలాంటి పర్సనల్గీత కార్మికులారా గౌడ కులస్తులారా మిత్రులారా అందరికీ నమస్కారం రేపు అనగా గురువారం రోజున కల్లుగీత కార్మికుల కుటుంబాల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ బిక్షం 15 వ వర్ధంతి సభ కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం భవనంలో ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది గీత కార్మికుల కుటుంబాల కోసం తన ఊపిరి ఉన్నంతవరకు పోరాడిన మహనీయుడు కామ్రేడ్ ధర్మం బిక్షం గారు మహానీయుడికి నివాళులర్పించినందుకు కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలంలో ఉన్న గీత కార్మికులు గౌడ కులస్తులు అందరూ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయగలరని నా యొక్క విజ్ఞప్తి గమనిక మీకు ఎలాంటి పర్సనల్ పని ఉన్న దయచేసి మానుకొని ఒక రెండు గంటలు టైం కేటాయించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని నా యొక్క విజ్ఞప్తి సమయపాలన పాటించి రాగలరని




కోరుతున్నాను ధన్యవాదాలు ఇట్లు ఏ విట్టల్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోటగిరి పని ఉన్న దయచేసి మానుకొని ఒక రెండు గంటలు టైం కేటాయించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని నా యొక్క విజ్ఞప్తి సమయపాలన పాటించి రాగలరని కోరుతున్నాను ధన్యవాదాలు ఇట్లు ఏ విట్టల్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోటగిరి ఏ వ్టఈల్ గౌడ్

# శృంగేరి జగద్గురు శ్రీ భారతీ తీర్థ మహాస్వామి 76వ జన్మదినోత్సవం సందర్భంగా గురు వందనం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణామ్నాయ జగద్గురు శృంగేరి శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి 76వ జన్మదినోత్సవంను పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పక్షాన గురువందనం సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం తరఫున చంద్రగిరి శరత్ కుమార్ ఉప ప్రధాన అర్చకులు, మామిడిపల్లి శరత్ శర్మ అర్చకులు పాల్గొని జగద్గురువులకు భక్తిపూర్వకంగా గురువందనం సమర్పించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడింది అని అర్చకులు తదితరులు తెలిపారు.





# కామారెడ్డి జిల్లా నూతన ఆర్డిఓ గా ఎన్.వై.గిరి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఎన్.వై.గిరి బుధవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో గా విధులు నిర్వహించిన వీణ ను బదిలీ పై ఎండోమెంట్ శాఖ ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా డిప్యుటేషన్ పై నియమించారు.





# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు





- జిల్లాలో ఒకే రోజు 384 మందికి కోర్టు శిక్షలు
- మీ భద్రతే మా లక్ష్యం.. మద్యం మత్తులో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు
- రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర


**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడం మరియు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులు పెద్ద సంఖ్యలో పట్టుబడ్డారు. ఈ క్రమంలో మొత్తం 384 మందిని పోలీసులు కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి జరిమానాలు మరియు జైలు శిక్షలు విధించింది. వీరిలో 31 మందికి ఒక రోజు జైలు శిక్ష, 04 మందికి 5 రోజుల జైలు శిక్ష, 02 మందికి 7 రోజుల జైలు శిక్ష విధించబడింది. మిగిలిన వారికి కలిపి మొత్తం రూ.3,94,500 జరిమానా విధించబడింది. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి మరియు ఇటువంటి బాధ్యతారాహిత్యపు చర్యలను అరికట్టడానికి పోలీస్ శాఖ ఈ కఠిన చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా తోటి ప్రయాణికులు మరియు పాదచారుల ప్రాణాలను ప్రమాదంలో పెట్టే చర్య అని తీవ్రంగా హెచ్చరించారు. క్షణిక ఆనందం కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపి, నిండు జీవితాలను రోడ్డు ప్రమాదాల పాలు చేయవద్దని ఆయన సూచించారు. ఒక వ్యక్తి చేసే చిన్న పొరపాటు వల్ల అనేక కుటుంబాలు తమ ఆధారస్తంభాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "మీ భద్రతే మా లక్ష్యం" అని పేర్కొన్న ఎస్పీ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బాధ్యతాయుతమైన ప్రయాణమే మీ కుటుంబ భవిష్యత్తుకు నిజమైన భరోసా అని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి రోడ్డు రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# పెట్రోల్ కొరతపై అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు

## - ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**




జిల్లాలో పెట్రోల్ కొరత లేదని, కొరత ఉందని అసత్య ప్రచారాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. బంక్‌లు మూసివేస్తారనే ప్రచారం అవాస్తవం.. బుధవారం ఉదయం నుంచి పెట్రోల్ కొరత ఉందని, బంకులు మూసివేస్తారని జరుగుతున్న ప్రచారంపై ఎస్పీ స్పందించారు. జిల్లాలో అన్ని పెట్రోల్ బంకులలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళనకు గురై బంకుల వద్దకు చేరుకోవడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, సాధారణ పంపిణీకి ఇబ్బందులు ఎదురవుతుందన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మి ఫుల్ ట్యాంక్ నింపడానికి, నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దన్నారు. దానివల్ల అత్యవసరంమైన వారికి ఇబ్బందులు కలుగుతాయన్నారు. ప్రజలు అనవసర ప్రచారాన్ని నమ్మి వదంతులను షేర్ చేయవద్దని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఎంత?

## - ఎమ్మెల్యే కేవీఆర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

**నీలగిరి వార్త :**



ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఎంత అనేది చెప్పాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ సెషన్ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై తాను గత రెండు సెషన్లలో రెండు ప్రశ్నలు అడిగానని కేవీఆర్ అన్నారు. అందులో ఒక ప్రశ్నకు మాత్రమే సమాధానమిస్తూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో వసతులు కల్పిస్తామన్నారని తెలిపారన్నారు. అయితే డబుల్ ఇళ్లు బీటలు వారాయని, అద్దాలు పగిలిపోయాయని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని వివరించారు. ఈ సమయంలో ఇంకా ఆలస్యం చేస్తే ప్రభుత్వానికే నష్టమన్నారు. ప్రస్తుతం ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో త్వరగా పనులు పూర్తి అర్హులైన వారికి కేటాయించాలని కోరారు. ప్రస్తుతం డబుల్ ఇళ్ల స్థానంలో 'ఇందిరమ్మ ఇళ్లు' కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో తెలిసిన వాళ్లని, అనుచరులు అని ఇష్టం వచ్చినట్టు ఇళ్లకు కేటాయించారని, ప్రస్తుతం అలా జరగకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేస్తే తాను కమిటీల విషయంలో జోక్యం చేసుకోలేదన్నారు. కమిటీ నిర్ణయాల మేరకే పనులు జరుగుతున్నాయన్నారు. అయితే ప్రస్తుతం కొందరు తాము ఉన్న పొజిషన్ చెప్పుకుంటూ, అధికారంలో ఉన్నామని, తమకే ఇవ్వాలని రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై సంబంధిత శాఖ మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలచ్చి వారికి మనోధైర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వాలని వెంకటరమణారెడ్డి కోరారు. మా వాళ్లు, మీ వాళ్లు అని ఇవ్వడం ద్వారా ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో ఆలోచించాలన్నారు. గత సెషన్‌లో 'డబుల్' ఇళ్ల నిర్మాణాల్లో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఎంత అని అడిగితే ఇప్పటికీ సమాధానం ఇవ్వలేదని చెప్పారు. దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ కమిటీలలో సర్పంచ్ ఛైర్మన్‌గా ఉన్నారని తాను అనుకుంటున్నానని తెలిపారు. అయితే గ్రామాల్లోకి వెళ్లినప్పుడు పలువురు సర్పంచులు ఈ అంశంపై సర్పంచులకు కమిటీకి సంబంధం లేదని అంటున్నారని తన దృష్టికి తెచ్చారని, దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

# ఎక్స్‌ఫ్లోరా ఒలింపియాడ్‌లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థుల ఘనత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి 'ఎక్స్‌ఫ్లోరా ఒలింపియాడ్'లో తమ ప్రతిభను చాటి ఘన విజయం సాధించారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పురస్కారాల ప్రదానోత్సవంలో లెఫ్టినెంట్ కల్నల్ ఎస్. శ్రీనివాసరావు మరియు కృష్ణవేణి పాఠశాలల చైర్మన్ సంఘని రాజు చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈ పోటీల్లో 4వ తరగతి విద్యార్థిని జి. ఆహ్లాదిత ప్రథమ బహుమతి సాధించగా, 3వ తరగతి విద్యార్థి ఎ. అశ్విత్ ద్వితీయ బహుమతి గెలుచుకొని పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకటకృష్ణ, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు.







# రాష్ట్రంలో పెట్రో, గ్యాస్ కొరత లేదు

## - అపోహలు, వదంతులు నమ్మవద్ద

## - డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ

**హైదరాబాద్,మార్చి25 నీలగిరి వార్త**

హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలి సమావేశపు హాలులో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావులతో కలిసి గ్యాస్, పెట్రోల్ సరఫరాలను సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, గ్యాస్ నిల్వలు, పంపిణీలో ఎటువంటి ఇబ్బంది లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అపోహలు కలిగించే మాధ్యమాల కథనాలతో ఆందోళన చెందవద్దని వినియోగదారులకు సూచించారు. రెగ్యులర్ గా కొనుగోలు చేసే దాని కంటే, ఎక్కువగా కొని నిల్వ చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదాదారునికి కూడా పెట్రోల్, గ్యాస్ దొరుకుతుందనే భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కొవ్వూరు ఆర్డీవో గా ఆనందరావు బాధ్యతలు స్వీకరణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు నూతన ఆర్డీవోగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన కె ఆనంద రావు. ఆర్డీవో ఆనందరావు మాట్లాడుతూ ఏపీ సి ఆర్ డి ఏ నుండి స్పెషల్ కలెక్టర్ గా బదిలీ అయ్యి కొవ్వూరు ఆర్డీవో గా జాయిన్ అయ్యానని గతంలో విశాఖపట్నంలో ఎమ్మార్వో గా పని చేశానని అందరికీ అందుబాటులో ఉంటానని ప్రజలందరూ సహకరించాలని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్థానిక అధికారులతో కలిసి రెవెన్యూ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందే సేవలను వేగవంతం చేయడం, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడం, భూవివాదాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే ప్రజలు నేరుగా తమ సమస్యలు తెలియజేసేందుకు గ్రీవెన్స్ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటివరకు పనిచేసిన ఇంచార్జ్ ఆర్డిఓ ఎంరాజా రమేష్ రాజమండ్రి గెయల్ సంస్థకు వెళ్లారు. డివిజన్ నుండి తాసిల్దార్లు అధికారులు కార్యాల సిబ్బంది ఆనందరావుకి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అంబటి రాంబాబు అభినందన కార్యక్రమంలో పాల్గొన్న తోట

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు చినిమిల్లి వెంకటరాయుడు ఆధ్వర్యంలో గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల కాపు కళ్యాణ మండపంలో వైసిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి రాష్ట్ర కాపు నాయకులు అంబటి రాంబాబు కి అభినందన సభ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ముందుగా వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అంబటి రాంబాబు అనంతరం అభినందన సభలో పాల్గొన్న రాంబాబు ని శాలువాతో సత్కరించిన రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ & వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు గోపాలపురం నియోజకవర్గ పరిశీలికులు తోట రామకృష్ణ. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తానేటి వనిత,ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు,తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి వడ్డీ రఘురాం,ఉమ్మడి పచ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ,రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి వామిశెట్టి పరమేశ్వరరావు, వైసీపీ రాష్ట్ర యూత్ కార్యదర్శి పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ మరియు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలే నా ప్రాధాన్యత: బోటు క్లబ్ సందర్శకుల భద్రతకు పంతం నానాజీ హామీ

**కాకినాడ రూరల్, మార్చి 25 నీలగిరి వార్తా ప్రతినిధి**

కాకినాడ నగరంలోని పర్యాటక శోభను పెంచడమే కాకుండా, ప్రజల ఆరోగ్యానికి నిలయంగా ఉన్న బోటు క్లబ్ ఉద్యానవనాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ నడుం బిగించారు. ప్రజా సమస్యల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండే ఆయన, తాజాగా బోటు క్లబ్ ఎదుర్కొంటున్న సవాళ్లపై సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి బాటలో సరికొత్త భరోసానిచ్చారు. బుధవారం గుడారిగుంటలోని తన కార్యాలయంలో వాకర్స్ సంఘం ప్రతినిధులతో భేటీ అయిన ఎమ్మెల్యే, క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ నేతృత్వంలోని బృందం పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లింది. ముఖ్యంగా బోటు క్లబ్ ప్రధాన ద్వారం వద్ద ట్రాఫిక్ చిక్కుముడి పర్యాటకులకు, వాకర్స్‌కు శాపంగా మారిందని, వందలాది మంది రాకపోకలు సాగించే ఆ ప్రాంతంలో భద్రతా చర్యలు కరువయ్యాయని వివరించారు. దీనిపై స్పందించిన నానాజీ, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే తన ప్రథమ కర్తవ్యమని, అక్కడ ప్రమాదాల నివారణకు తక్షణమే అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. కేవలం ట్రాఫిక్ సమస్యే కాకుండా, నిరుపయోగంగా పడి ఉన్న మహిళా జిమ్ పరికరాల అంశంపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. గతంలో అన్న క్యాంటీన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ పరికరాలు ప్రస్తుతం కార్పొరేషన్ కార్యాలయంలో ఎండకు ఎండి, వానకు తడుస్తూ వృథాగా ఉండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను ఇలా నిరుపయోగంగా వదిలేయడం సరికాదని అభిప్రాయపడిన ఆయన, తక్షణమే ఆ పరికరాలను తిరిగి ఉద్యానవనంలోనే అనువైన చోట పునరుద్ధరించి మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశిస్తానని ప్రకటించారు.



# ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో పెట్టాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**



– కొవ్వూరు : ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టమ్ కై దేశావ్యాప్త ఉద్యమం చేపడతామని సోషలిస్ట్ కూటమి జాతీయ కార్యదర్శి యల్ –జైబాబు తెలిపారు

సోషలిస్ట్ కూటమి రాష్ట్ర నాయకులు కొండమంచి రవణ అధ్యక్షతన కొవ్వూరులో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జాతీయ కార్యదర్శి ఎల్ జై బాబు జై భీమ్ దళిత ప్రజావేదిక చోళ రాజు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగాన్ని ఎత్తివేసి,ప్రభుత్వ ఉద్యోగాల ఎత్తివేతకు రిజర్వేషన్లు రద్దు కుట్రకు కార్పొరేట్ పెట్టుబడి దారివర్గాలు తెర లేపుతున్నారనిఅన్నారు,రిజర్వేషన్లు అంటేనే,కులనిర్మూలన,సమాజంలో అంతరాలను,అసమానతలను,అణచివేతలను తొలగించే చర్యే రిజర్వేషన్అమలు అని అగ్ర కులాలు గుర్తించాలన్నారు .రాజ్యాంగం కల్పించిన హక్కులు అవకాశాలు అన్ని ,అనుభవించాల్సిన దానికన్నా ఎక్కువ మొత్తంలో అనుభవించి అభివృద్ధి చెందిన అగ్రకులాలు,ప్రతిసారి ప్రతిభ,సామర్థ్యం అంటూ రిజర్వేషన్లు రద్దు చేయాలని వెనుకఉన్నఅసలు అంతర్యాన్ని అణగారిన వర్గాలు గ్రహించి సామాజిక న్యాయంఅమలుకోసం,ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ చట్టం కోసం సోషలిస్ట్ కూటమి ఆధ్వర్యంలో పౌర సమాజ పక్షంగా దేశ వ్యాప్త ఉద్యమం చేపట్టిందన్నారు.ఈ క్రమంలో ఏపీలో,హర్యానా పంజాబ్,మధ్యప్రదేశ్ రాష్ట్రలతో పాటు కర్ణాటక రాష్ట్రం స్థానికులకు 75%కోటప్రైవేట్ రంగాల్లో ఉపాధి కల్పిస్తూ చట్టం చేసి అమలు చేశాయని గుర్తుచేశారు.హర్యానా పంజాబ్ పై ఏపీపై సుప్రీం కోర్టుల అనుభవాలు ఉన్నాయాన్నారు.ప్రైవేట్ సంస్థల్లో –పరిశ్రమల్లో సొంత పెట్టుబడి ఏమీ లేకపోయినా పెద్ద ఎత్తున పారిశ్రామిక అభివృద్ధి పేరుతో వనరులు,రాయితీలు ప్రభుత్వం నుండి పొందుతూ ఆవాస్తా వాలను దురుద్దేశంతో రూపకల్పనచేసి పూకార్లు చేస్తూ సంపద,శ్రమ అందరిదీ అని గుర్తించలేకపోతు ప్రజాస్వామిక విలువలను కాలరాస్తున్నారన్నారు.దళిత ఆదివాసీ ఓబీసీ ల అభివృద్ధికి ఆర్థిక వ్యవస్తే అసలు సమస్య అని అగ్రకులాలు గుర్తించిఅందకుండా చేయాలానే అగ్రకుల,కోర్పొరేట్ పెట్టుబడిదారి లాజిక్ లను 2050నాటికి ప్రభుత్వ ఉద్యోగాలను పాలకులను కలుపుకుని 0.5 కు పడేసే కుట్రలను తిప్పి కొట్టెందుకే సభలు సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు.ఎస్సీ ఎస్టీ ఓబీసీ లను ప్రైవేట్ రంగాలనుండి ప్రతిభ,సామార్థ్యలు లేవని ఉపాదినుండి (ఉద్యోగ అవకాశలనుండి) ఉద్దేశ పూర్వకంగా బహిస్కరించడం,వెలివేయడం రాజ్యాంగాన్ని దిక్కరించడమే నని అన్నారు.10శాతం కూడా లేని ప్రభుత్వ రంగలోకన్నా 90శాతం పైబడిన్న ప్రైవేట్ రంగం లో రిజర్వేషన్ కల్పించెందుకు పార్లమెంట్ ముందు నిలబడి ఉన్న ప్రైవేట్ రంగంలో రాజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో పెట్టిఅధికార –ప్రతిపక్ష పార్టీలతో చర్చ పెట్టి న్యాయం అందించాలని కోరారు.అన్ని జిల్లాలనుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగే కార్య క్రమాల్లో ప్రజాస్వామిక వాదులంతా కలిసి రావాలని పిలుపు నిచ్చారు., అనిమిల్లి మంగరాజు, కౌలూరి నాగేంద్ర, అనిమిల్లి రాము పాల్గొన్నారు.

# రైల్వే మంత్రికి రైతులు సమస్యల వివరణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ఇండియన్ రైల్వేస్ రైల్ ట్రాక్ పక్కన ఉన్నటువంటి స్థలంలో విజయవాడ నుండి విశాఖపట్నం వరకు రైలు ట్రాక్ ప్రక్కన ఉన్న భూమికి రెండు వైపులా కంచె (ఫెన్సింగ్) వేస్తున్నారు. దానిలో భాగంగా కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో కూడా ఫెన్సింగ్ వేయడం జరుగుతుంది. ఈ కంచె కారణంగా ట్రాక్ వెంబడి వ్యవసాయం చేసే రైతులకు రాకపోకలు కష్టమవుతున్నాయి.రైతులు పండించిన పంటలను బయటకు తీసుకురావడానికి సరైన మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైతులు సమస్యల బిజెపి నాయకులు రైతులు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు పురంధరేశ్వరి కి విషయాన్ని తెలియజేశారు ఎంపీ పురందేశ్వరి పశివేదలను సందర్శించి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. బుధవారం ఎంపీ పురందేశ్వరి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ రైతు ప్రతినిధులతో కలిసి ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ ని కలిశారు. రైతుల సమస్యలను మంత్రి కి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి సుధాకర్ కందుల సుబ్బారాయుడు పాల్గొన్నారు.



# గౌరవం లేదు గౌరవవేతనం లేదు ఎంపీపీ పోసిరాజు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం లో దాదాపు 27 కి పైగా శాఖలు ఉన్నప్పటికీ మండల సర్వ సభ్య సమావేశానికి సైతం కేవలం 11 లేక 12 శాఖలు తప్ప మిగతా శాఖ ల అధికారులు ఎవ్వరూ హాజరు కాకపోవటాన్ని తాళ్లపూడి ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు తప్పు పట్టారు. సర్వసభ్య సమావేశం అంటే అధికారులకు గౌరవం లేదని, ప్రభుత్వానికి కూడా ప్రజా ప్రతి నిధులకు ప్రతి నెలా చెల్లించే గౌరవ వేతనం ఇవ్వాలన్న ఉద్దేశ్యం లేదని ఆయన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. అధికారులు హాజరవుతారని చెబితేనే మళ్ళీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ కు ఎంపీపీ తేల్చి చెప్పారు. మిగిలిన నెలల పరిపాలన కై ఎంపీటీసీల కు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు కానీ, గౌరవవేతనం విషయం లో ప్రభుత్వం చిత్త శుద్ధిగా వ్యవహరించట్లేదని గౌరవ వేతనం ఊసు ఎత్తటం లేదని ఆగ్రహించారు. గజ్జరం గ్రామ ఎంపీటీసీ గుంటి చిన్నబ్బాయి మాట్లాడుతూ, గౌరవ వేతనం రావటం లేదు అన్న విషయం పై ఎమ్మెల్యే ముప్పిడి కి గతంలో విన్నవించు కున్నామని గుర్తు చేశారు. మండల సర్వ సభ్య సమావేశం అధ్యంతం సర్వ సాధారణం గా ముగిసింది. ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, తహసిల్దార్ లక్ష్మి లావణ్య, డిప్యూటి ఎంపీడీఓ వీరన్న, పలు గ్రామాల




కార్యదర్శులు, ఎంపీటీసీలు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మలకపల్లి సొసైటీ ద్వారా కొత్త ఆదాయ మార్గాలకు అన్వేషణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి సొసైటీ ద్వారా తీసుకున్న రుణాలు అన్ని సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి రైతుల సహకరించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.తాళ్లపూడి మండలం మలకపల్లి కో–ఆపరేటివ్ సొసైటీ సంఘ సర్వసభ సమావేశం బుధవారం జరిగింది. మలకపల్లి కో.ఆపరేటివ్ సొసైటీ ద్వారా ఎడ్యుకేషన్ లోన్ లను,ఆదాయ మార్గాల అయిన త్రాగు నీటి ఆర్వో ప్లాంట్, వంటి పథకాలు కొత్తగా ప్రవేశ పెట్టె ఆలోచన చేస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు జొన్నలు గడ్డ సుబ్బరాయ చౌదరి సొసైటీ మహాజన సభ లో వెల్లడించారు. ఎడ్యుకేషన్ లోన్ వల్ల రైతు కుటుంబాలకు వారి పిల్లల చదువుల్లో కూడా సహకారం అందించాలని భావిస్తున్నట్లు చౌదరి పేర్కొన్నారు. ఎరువులు, పురుగు మందులు తో పాటు సీడ్స్ అమ్మాలని, పెట్రోల్ బంక్ అభివృద్ధి, లాకర్ల సంఖ్య పెంచాలని భావిస్తున్నట్లు తెలిపారు. సొసైటీ లాభాల బాటలో ఉన్నప్పటికీ, బకాయిలు కూడా అధిక మొత్తం లో ఉన్నాయని రైతులు బకాయిలు చెల్లించేలా శ్రద్ధపెట్టాలని, రెండవ సారి సొసైటీ కి అధ్యక్ష పదవి చేపట్టిన ఈయన మహాజన సభ సందర్భం గా ఆయన సొసైటీ ద్వారా కొత్త విధానాలు అమలు లోకి తీసుకువచ్చి ఆదాయం కూడా పెంచాలన్న నిర్ణయాల పై సభ్యుల తో చర్చించుతున్నట్లు జొన్నలగడ్డ తెలిపారు.

**సహకార సంఘానికి సహకరంగా ఉంటా....ముప్పిడి**

నిబంధనలకు లోబడి సొసైటీ కి ఆధ్యాయ మార్గాలను అన్వేషిస్తూ, సొసైటీ అభివృద్ధికితన సహకారం ఎపుడు ఉంటుందని అన్నారు.ఈ మహాజన సభకు ముఖ్య అతిథిగా కొవ్వూరు ఎమ్మెల్యే విచ్చేసారు. సభలో పాల్గొన్న తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన అన్నమరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ తమ గ్రామ రైతులు అన్నదేవరపేట సొసైటీ పరిధి పరిధి లోకి వచ్చినప్పటికీ, డిపాజిట్లు మలకపల్లి సొసైటీ లో వేసుకుంటు న్నామని, తమకు కూడా యూరియా వంటి సబ్సిడీ ఎరువులు సీజన్ లో సరఫరా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సొసైటీ



పరిధి మార్చుకుంటే సాధ్య పడే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. వరి కోతలు ప్రారంభించా మని, ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, రైతు సభ్యులు కుంటముక్కల వీర భద్రరావు అడిగారు. రైతులకు అనువుగా వుండే విదంగా సిబ్బంది పనిచేసే సమయాలను క్రమబద్ధీకరించాలని చెరుకూరి వెంకట్రావు, గంగాధరం లు కోరారు. నాయకులు రేకపల్లి ముత్యాలరావు మాట్లాడుతూ సొసైటీ ద్వారా ప్రకృతి ఆధారిత వ్యవసాయం కు తోడ్పాటు అందించి, ఆర్గానిక్ ఉత్పత్తు లను సోసైటీ ద్వారా విక్రయించాలని కోరారు. ఈ సమావేశంలో టుమెన్ కమిటీ సభ్యులు సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కొవ్వూరు ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, ఏఎంసి వైస్ చైర్మన్ రేకపల్లి మంగమణి, సొసైటీ ఉపాధ్యక్షులు బోడపాటి గంగరాజు, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, నాయకులు మద్దిపాటి ప్రకాశం, ఉపబసర్పంచ్ మద్దిపాటి రామారావు, నామన పరమేష్, రాపాక శ్యామ్, చెరుకూరి వెంకట్రావు, గెడ్డం జగన్, , తిగిరిపల్లి గోపి, కోడి శంకరం, నామన భూరయ్య, రేఖపల్లి ముత్యాల రావు, ఎన్డీయే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.